## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ


بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 3

సంచిక 49

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

06 డిసంబర్ 2018, 27 రబిఉల్ అవ్వల్ 1440, హి.ఖ, 06 ఫతహ్ 1397, హి.శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

لَا یُکَلِّفُ اللّٰہُ نَفْسًا اِلَّا وُسْعَھَا ؕ لَھَا مَا کَسَبَتْ وَعَلَیْھَا مَا اکْتَسَبَتْ ؕ رَبَّنَا لَا تُؤَاخِذْنَا اِنْ نَّسِیْنَآ اَوْ اَخْطَاْنَا ۚ

మోయలేని భారం ఏ వ్యక్తి మీద కూడ అల్లాహ్ వేయడు. అతడు సంపాదించినది అతనిదే. తాను చేసిన దుష్కృతులకు అతడే శిక్ష అనుభవించును. ఓ మా ప్రభువా! మేము మరచినను, తప్పు చేసినను మమ్ములను శిక్షింపకుము.

(అల్ బఖ్రాహ్ :287)

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

**ఒకవేళ ఏదేని హదీస్ బలహీనముగా ఉన్నను, అది ఖుర్ఆన్‌కు అనుకూలముగా ఉన్నచో అట్టి హదీస్‌ను స్వీకరించుము. ఎందుకనగా ఖుర్ఆన్ దానిని బలపరుస్తుంది. ఒకవేళ ఏదేని హదీస్ భవిష్యవాణి రూపంలో ఉండి, హదీస్ వెల్లడించు వారి దృష్టిలో బలహీనముగా ఉన్నచో అట్టి హదీస్ మీకాలంలో లేదా మీకన్న ముందు కాలంలో పూర్తి గావించబడినచో అట్టి హదీస్‌ను సత్యమైనదని విశ్వసించుము.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

భవిష్యవాణులతో కూడిన హదీసులు కొన్ని వందల సంఖ్యలో గలవు. హదీస్ సేకరుల దృష్టిలో వాటిలో అనేక హదీసులు వ్యాసపరంగా, ఉల్లేఖుల పరంగా, బలహీనమైనవి. కావున వాటిలో ఏదేని హదీస్ పూర్తి గావించబడినచో ఆ హదీస్ బలహీనమైనది కావున మేము దానిని విశ్వసించమని లేదా దాని ఉల్లేకులు నమ్మకస్తులు కారని దానిని తిరస్కరించకుము. దేవుడు ఒక హదీస్ సత్యతను తానే స్వయముగా బహిర్గతం చేసినను దానిన ఖండిచినచో అది అవిశ్వాసమగును. ఒకవేళ ఇలాంటి హదీస్‌లు వేల సంఖ్యలో ఉండి, వేల సంఖ్యలో వాటి సత్యత బహిర్గతమైనను హదీస్ సేకరుల దృష్టిలో అవి బలహీనమైనచో అట్టి వేలాది ఇస్లాం ఆధారములను రద్దు చేయుదురా? ఒక్కసారి ఆలోచించండి. అలా చేసినచో మీరు ఇస్లాంకు శత్రువులగుదురు. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. ఫలా యుజ్‌మిరు అలా ఘైబిహి అహద ఇల్లా మనిర్తజ మిన్ రసూలిన్. ( అల్ జిన్ :27-28)స్వచ్ఛమైన భవిష్యవాణి సత్యమైన ప్రవక్తలపై కాకుండా మరెవరి వైపు సూచించడం జరుగుతుంది. అలాంటి సమయంలో స్వచ్ఛమైన హదీస్‌ను బలహీన హదీస్‌గా పేర్కోనుటలో హదీస్ ఉల్లేఖులు పొరపాటు బడ్డారని తెలుపడం విశ్వాసం అనబడదా!. లేదా బలహీన హదీస్‌ను సత్యమని నిదర్శనము చూపి దేవుడు తప్పు చేశాడని భావించాలా?. ఒకవేళ ఆ హదీస్ బలహీనమైనదే అయినను, అది ఖుర్ఆన్ మరియు సున్నత్‌కు అనుకూలముగా ఉన్నచో మరియు ఖుర్ఆన్‌కు అనుకూలముగా ఉన్న హదీస్‌లకు వ్యతిరేకముగా లేకున్నచో అట్టి హదీస్‌ల ప్రకారం నడుచుకొనుము. కాని హదీస్‌లకు అనుగుణముగా నడుచుకొనునప్పుడు చాలా జాగ్రత వహించుము. ఎందుకనగా ఎన్నో ఆమోధయోగ్యమైన హదీస్‌లే ఇస్లాంలో విబేధాలు సృష్టించాయి. ప్రతి వర్గము తమకు అనుకూలముగా హదీస్‌లను మార్చుకున్నాయి. చివరికి నమాజ్ వంటి విశ్వాసమైన, క్రమం తప్పకుండా ఆచరించే విధిలో కూడ హదీస్‌ల ద్వారా విభేదాలు సృష్టించారు. కొందరు గట్టిగా ఆమీన్ అంటారు. కొందరు నోటిలోనే ఆమీన్ అంటారు. కొందరు ఇమామ్ వెనుక ఫాతిహా చదువుతుంటారు, మరి కొందరు అలా చదవడంను తప్పుగా భావిస్తుంటారు. కొందరు చాతిపై చేతులు కట్టుకుంటారు, మరి కొందరు బొడ్డుపై కట్టుకుంటారు. ఈ బేధాలన్నింటికి హదీస్‌లే కారణం. కుల్లు హిజుబిన్ బిమా లదైహి ఫరిహూన్ (అల్ మోమినూన్ : 54) కాని సున్నత్ మాత్రం ఒకే విధానాన్ని తెలుపడం జరిగింది. ఆ తరువాత కథనాల విధానము అసలు పద్ధతిని కదిలింపజేసింది. అంతేగాకా హదీస్‌లను అవగాహన రహితం అనేకులను నాశనం చేసింది. షియ్యావారు కూడ ఈ విధముగానే నాశనమైయ్యారు. ఒకవేళ వారు ఖుర్ఆన్‌ను ఆధారము చేసుకొని నడిచినచో కేవలం ఒక్క నూర్ అధ్యాయమే వారిలో వెలుగులను నింపేది. కాని వారు హదీస్‌లపై ఆధారపడడం వలన నాశనమైనారు. అదే విధముగా మసీహ్ అవతరించి సమయంలో కూడ హదీస్‌లను నమ్ముకున్న యూదులు నాశనమైనారు. కొంతకాలం పూర్వము నుండే వారు తౌరాత్‌ను అనుసరించడం వదిలిపెట్టినారు. తౌరాత్‌పై హదీస్‌లే ఆధిక్యతను కలిగియున్నాయనే విశ్వాసం నేటికి వారిలో గలదు. కావున ఎప్పటివరకు ఏలియా తన శరీరముతో పాటు మరల అవతరించడో అప్పటి వరకు మసీహ్‌మౌవూద్ అవతరించదని తెలుపే హదీస్‌లు కూడ నేటి అనేకముగానే ఉన్నాయి. అట్టి హదీస్‌లే వారిని త్రప్పుద్రోవ పట్టుటకు కారణమైనాయి. వారు అట్టి హదీస్‌లపై పట్టుబడుతూ హజ్రత్ మసీహ్ చెప్పునట్టి ఆంతర్యమును అర్థంచేసుకొనలేక పోయిరి. ఏలియా అనగా యోహన్న అనగా యహయా అని అర్థం. వీరే ఏలియా రూపంలో, వారి గుణగణాలతో అవతరించారు. చాయ ప్రకారముగా వారి రూపములో అవతరించారు. వారు మోసపోవుటకు కారణం కూడ హదీస్‌లే. చివరికి వారిని అవిశ్వాసులగా మార్చినవి. వారుఆ హదీస్‌ల భావాలను కూడ మార్చి ఉండ వచ్చును. లేదా అట్టి హదీస్‌లలో మానవ వాక్యములు చేరి ఉండవచ్చును. మొత్తానికి యూదులలో హజ్రత్ మసీహ్‌ని తిరస్కరించిన వారు హదీస్‌లను నమ్మువారేననే వాస్తవం బహుశా ముసల్మానులకు తెలిసి ఉండకపోవచ్చును. వారే తమరిపై నిందలు మోపారు, అవిశ్వాస తీర్మాణాలు వ్రాసారు, వారిని మార్గభ్రష్టులని నిర్ణయించారు. పైగా ఈ వ్యక్తి దేవుని గ్రంథాలను విశ్వసించడం లేదని, ఇల్యాస్ మరల అవతరించునని దేవుడే తెల్పినప్పటికి అట్టి భవిష్యవాణులకు ఈ వ్యక్తి ఆంతర్యాలు వివరిస్తున్నాడని ఎలాంటి బలమైన కారణంను చూపకుండా వాటినన్నింటిని ఈ వ్యక్తి మరో విధముగా ప్రస్తావిస్తున్నాడని నిందలు వేశారు. హజ్రత్ మసీహ్ నామమును వారు కేవలం అవిశ్వాసుడనే గాకుండా అధర్మికుడని కూడ పెట్టడం జరిగింది. అంతేగాక ఒకవేళ ఈ వ్యక్తి సత్యవంతుడైనచో మూసా పరంపర అసత్యమైనదని కూడ తీర్మాణించుకున్నారు. అప్పుడు వారికది అంధాకార లోకం. అసత్య హదీస్‌లు వారిని మోసం చేశాయి. మొత్తానికి హదీస్‌లను ఆధ్యాయనం చేయునప్పుడు ఒక జాతి వారు ఈ హదీస్‌లకు తౌరాత్‌పై ఆధికత్యను కల్పించి ఒక సత్యదూతను వారు అవిశ్వాసుడని, దజ్జాల్ అని వారిని తిరస్కరించు స్థితికి చేరుకున్నాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కాని మన ముస్లిములకు సహీ బుఖారి ఎంతో నమ్మకమైన, శుభప్రదమైన ప్రయోజనకరమైన గ్రంథము. హజ్రత్ ఈసా అలైహిస్సలాం మరణించాడని ఎంతో స్పష్టముగా ఈ గ్రంథములో పేర్కొనబడింది. అదే విధముగా ఇతర హదీస్ పుస్తకాలు కూడ అనేక పరిజ్ఞానం, పరిష్కారముల సంపదను తమలో ఇమడింప జేసుకున్నాయి. కావున ఖుర్ఆన్ , సున్నత్ మరియు ఖుర్ఆన్‌కు అనుగుణముగా ఉన్నటువంటి హదీస్‌లకు వ్యతిరేకముగా లేని హదీస్‌లను అనుసరించుటలో తగిన జాగ్రతలు తీసుకోవాలి.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 63-66)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** (సవరణ తరువవాత కిస్తీయే నూహ్)

ఎందుకనగా అల్లాహ్ తాలా నన్ను ఉద్దేశించి **అల్ ఖైరు కుల్లుహు ఫిల్ ఖుర్ఆన్** అనగా అన్ని రకాల శ్రేయస్సులు పవిత్ర ఖుర్ఆన్‌లో గలవని తెల్పినాడు. ఇదే సత్యము. ఇట్టి గ్రంథానికి కాకుండా మరొక దానికి ప్రాధాన్యత నిచ్చు వారిపై విచారము. మీ సాఫల్యతకు, మోక్షమునకు గల మూలాధారము పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. మీకు అవసరమున్న అన్ని ధార్మిక ఆవశ్యకతలు అందులో పొందుపర్చబడి ఉన్నవి. ప్రళయకాలమున మీ విశ్వాసమును ధృడపర్చునది, నిరాకరించునది కూడ పవిత్ర ఖుర్ఆన్‌యే. మీకు పరోక్షముగానైన మార్గదర్శనము చూపుటకు పవిత్ర ఖుర్ఆన్ తప్ప మరే ఇతర గ్రంథము ఆకాశము క్రింద లేదు. ఖుర్ఆన్ వంటి అద్భుత గ్రంథమును మీకు నొసంగి అల్లాహ్ మీకెంతో మేలు చేసినాడు. మీకు ఇవ్వబడిన గ్రంథము ఒకవేళ క్రైస్తవులకు ఇవ్వబడినచో వారు నాశనమయ్యేవారే కారని నేను మీకు సత్యాన్ని తెలుపుచున్నాను. యూదులకు తౌరాత్ బదులుగా మీకు ఇవ్వబడిన ఈ వరమును, మార్గదర్శకమును ప్రసాదించి ఉండినచో వారిలోని కొన్ని వర్గములు ప్రళయకాలమును నిరాకరించేవి కావు. కావున మీకు అనుగ్రహింపబడిన ఈ బహుమానమును గౌరవించుము. ఇది అపూర్వమైన బహుమానము, ఇదొక గొప్ప సంపత్తి. ఒకవేళ పవిత్ర ఖుర్ఆన్ అవతరించకపోయినచో ప్రపంచమంతయు ఒక కుళ్ళిన మాంసమువలే దుర్గంధముగా ఉండేది. పవిత్ర ఖుర్ఆన్ గ్రంథము ముందు ఇతర మార్గదర్శక సూత్రములన్నియు వ్యర్థమైనవే. ఇంజీల్‌ను తీసుకవచ్చిన పరిశుద్ధాత్మ ఒక పావుర రూపంలో అవతరించినది. అది బలహీనమైన, శక్తిహీనమైన ఒక పక్షి. దానిని పిల్లి కూడ పట్టుకోగలదు. అందుకోసమే క్రైస్తవులు రోజురోజుకు బలహీనతలకు లోనవుచున్నారు. వారిలో ఆధ్యాత్మికత కనుమరుగైనది. ఎందుకనగా వారి విశ్వాసపు సుస్థిరత కేవలం పావురముపైనే ఆధారపడి ఉన్నది. కాని పవిత్ర ఖుర్ఆన్‌ను తీసుకవచ్చిన పరిశుద్ధాత్మ మాత్రము భూమిపై నుండి ఆకాశము వరకు విస్తరించిన ఒక వైభవోపేతమైన రూపములో అవతరించి, తన ఉనికి స్వభావమును భూమ్యాకాశములలో నింపెను. కావున ఆ పావురపు సామర్థ్యము ఎక్కడా? ఈ వైభవోపేతుని ప్రకాశములు ఎక్కడా?. ఈ ప్రస్తావన పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ గలదు. ఒకవేళ ఆధ్యాయములు, అర్థముల నుండి దూరముండనిచో పవిత్ర ఖుర్ఆన్ మానవున్ని కేవలం వారం రోజులలోనే పరిశుద్ధిన్ని చేయగలదు. మీరు ఖుర్ఆన్ నుండి దూరముగా పారిపోకున్నచో అది మిమ్ములను సందేశహరుల వలే తీర్చిదిద్ద గలదు. పవిత్ర ఖుర్ఆన్ కాకుండా మరే ఇతర గ్రంథము తనను పఠించువారి కొరకు ప్రారంభములోనే **ఎహ్‌దిన స్సిరాతల్ ముస్తకీమ సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం** (ఫాతిహా: 6-7) అనే దుఆను నేర్పించి నమ్మకమును కల్పించింది. అనగా పూర్వికులకు చూపిన నీ వరముల మార్గము మాకు చూపుము. ఆ వరములు ప్రవక్తృత్వం, సత్యవాదుత్వం, అమరత్వం, సంస్కర్తత్వం. అందుకే సహసించి ముందడుగు వేయుము, పవిత్ర ఖుర్ఆన్ ఆహ్వానాన్ని తిరస్కరించకుము. మీ పూర్వీకులకు ఇచ్చిన వరములనే అతడు మీకు ఇవ్వదలిచాడు. ఇస్రాయీలీల రాజ్యం, ఇస్రాయీలీల పవిత్ర ఆరాధన మందిరమును మీకు నోసంగలేదా?. అది నేటి వరకు మీ ఆధినములోనే ఉన్నది. కావున ఓ బలహీన అభిమతం గలవారా!, ఓ సాహస హీనులారా! మీ దైవం ప్రాపంచికపరమైన ఇస్రాయీల రాజ్యంనకు మిమ్ములను ప్రతినిధులను చేసినను, ఆధ్యాత్మిక పరమైన రాజ్యంనకు ప్రతినిధులను చేయలేదని మీరు భావిస్తున్నారా?. వాస్తవానికి అల్లాహ్ తాలా వారికన్న అధికముగా మిమ్ము అనుగ్రహించాలని నిశ్చయించుకున్నాడు. అల్లాహ్ తాలా వారి ఆధ్యాత్మిక, ప్రాపంచిక సిరి సంపదలకు మిమ్ములను వారసులను చేశాడు. కాని మీ సిరి సంపదలకు మాత్రం అల్లాహ్ తాలా మరెవరిని వారసులుగా చేయడు. ప్రళయకాలం వచ్చునంత వరకు అల్లాహ్ తాలా దైవ వాణుల, సువార్త వాణుల, సంభాషణల, సంబోధనల వరముల నుండి మిమ్ము ఏమాత్రం దూరం చేయడు. గతంలో పూర్వికులను అనుగ్రహించిన వరములన్నింటిని అతడు మీకు తప్పకుండా అనుగ్రహించును. కాని ఏ వ్యక్తి అయితే దైవాన్ని కించపరుస్తూ తనపై దైవ వాణి అవతరించకున్నను అవతరించినదని, దేవుడు సంభాషణల ద్వారా, సంబోధనల ద్వారా అతనిని పలకరించకున్నను తనను పలుకరిస్తున్నాడని ప్రకటించుకొను వాడు మాత్రం నాశనమగునని నేను దేవున్ని అతని దూతలను సాక్షిగా నిలుపుతూ ప్రకటిస్తున్నాను. ఎందుకనగా అట్టివాడు తన సృష్టికర్తపై నింద మోపెను. అతనిని మోసగించెను. ఎంతో భయంకరమైన దురాశను, దుశ్చర్యను వ్యక్తపర్చెను. కావున మీరు అట్టి స్థితి నుండి భయపడుడు. స్వప్నాలను సృష్టించి వినిపించు అసత్యులను, సంభాషనల, సంబోధనల పరంపర తనపై కొనసాగుతుందని అసత్య ప్రకటణలు చేయువారిని అల్లాహ్ శపించుగాకా!. ఒక రకముగా వారు అసలు దేవుడే లేడని వారి హృదయాలలో భావించుకొంటారు. కాని దేవుని పాశాణము వారిని కఠినముగా శిక్షించును. వారి శిక్ష వారి నుండి దూరం కాజాలదు. కావున మీరు సత్యతలో, సన్మార్గములో, ధార్మికతలో, దైవాభిమానంలో స్వయముగా అభివృద్ధి చెందుము. జీవించినంత కాలము ఇదే మీ పనియని భావించుము. మరల మీలో ఎవరినైతే అల్లాహ్ ఇష్టపడునో వారికి తన సంభాషణల, సంబోధనల వరమును అనుగ్రహించును. కాని మీకు ఇలాంటి కోరిక ఉండకూడదు. మీ మనోవాంఛనల వలన పొరపాటున కూడ షైతాన్‌కు తన పరంపరను ప్రారంభించుటకు అవకాశం కల్పించకూడదు. ఇలాంటి వాటి వలనే ఎందరో నాశనమైనారు. అందుకే మీరు సేవ, ఆరాధన కార్యక్రమాలలో నిమగ్నమై ఉండుము. దేవుని ఆదేశాలన్నింటిని పాటించాలనే కార్యక్రమములోనే మీ ప్రయత్నాలన్ని ఉండాలి. వెళ్ళుము, విశ్వాసంలో అభివృద్ధి చెందుము. అది కూడ ముక్తి కోసం లేదా సువార్త వాణి కోసం కాకూడదు. పవిత్ర ఖుర్ఆన్ మీకు ఎన్నో పవిత్రమైన ఆదేశాలను ఇచ్చింది. మీరు అన్యారాధన నుండి పూర్తిగా దూరముండాలనేది వాటిలో ఒక ఆదేశము. అన్యారాధుడు ముక్తిని పొందలేడు. మీరు అబద్ధమును మాట్లాడకూడదు. ఎందుకనగా అబద్ధము కూడ అన్యారాధనలో ఒక భాగమే. కేవలం చెడు దృష్టితో, కామ కోరికతో చూడవలసిన వారిని కాకుండా పర మహిళలను చూడకూడదని ఇంజీల్ వలే మీకు ఖుర్ఆన్ బోధించడం లేదు. మీరు చెడుగానైన, మంచిగానైన పరస్త్రీలను చూడకూడదని అది మీకు బోధిస్తుంది. ఇవన్నియు మిమ్ములను దారితప్పించునవే. పర స్త్రీలు ఎదురైనప్పుడు నీ చూపును క్రిందికి మరల్చుకోవలెను. వారి రూపురేకలను గూర్చి మీకు ఎలాంటి సమాచారం ఉండకూడదు. కాని మెల్ల కన్నులతో చూచు విధముగా వారు ఎవరని గుర్తించుటకు చూడుము. అదే విధముగా మైకం కమ్ముకొను విధముగా మద్యపానం త్రాగమని ఇంజీల్ బోధించునట్లు మీకు ఖుర్ఆన్ బోధించడం లేదు. అసలు మీరు మద్యపానం సేవించకూడదని అది మిమ్ము ఆదేశిస్తుంది. పైగా దానిని సేవించువారికి దైవమార్గం లభించదు. వారితో దేవుడు సంభాషించడు, వారిని పరిశుద్ధులుగా తీర్చిదిద్దడు. పైగా ఇవన్నియు షైతాన్ పనులని వాటి నుండి దూరముండుమని హెచ్చరిస్తుంది. మీ సోదరులను అనవసరముగా కోపగించుకోవద్దని ఇంజీల్ వలే ఖుర్ఆన్ మీకు బోధించడం లేదు. అది మిమ్ములను కోపాన్ని నిగ్రహించుకోమ్మని తెలుపడమే కాకుండా తవా సౌబిల్ మర్ హమతి (అల్ బలద్ :18) పై ఆచరించుమని సూచిస్తుంది.

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పిస్తూ వారికి తారసపడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

# జుమా ప్రసంగము

తమ సంపదను అల్లాహ్ ఆశయము కొరకు వినియోగించు వారిని ఒక ధాన్య బీజముతో పోల్చవచ్చును. ఒక ధాన్య బీజము ఏడు కంకులై, ఒక్కొక్క కంకి నూరు ధాన్యపు గింజలకు కారణమగును. అల్లాహ్ తనకు ప్రీతి పాత్రుడైన వానికి అధికాధికమైన ఫలితములను అందించును. అల్లాహ్ సర్వ వరప్రదాత, సర్వజ్ఞుడు.

రెండవ సూక్తి అనువాదం ఇలా గలదు. సంపదను అల్లాహ్ ఆశయము కొరకు వినియోగించి ఉపకారములు చేసితిమని ఎవరు గొప్పలు చెప్పుకొనరో, కష్టపెట్టరో అట్టి వారి ప్రతిఫలము వారి ప్రభువు చెంత నున్నది. వారికి భయముండదు, వారికి దుఃఖముండదు.

మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. అల్లాహ్ ప్రీతిని కోరుచు, తమ ఆత్మలను శక్తిమంతములను చేసుకొనుటకు (తమ సంపదను) వినియోగించువారి స్థితి ఎత్తైన ప్రదేశము నందున్న ఉద్యానవనము వంటిది. ఆ తోటపై పెనువాన కురిసినప్పుడు అది అధికాధిక ఫలములను అందించెను. పెనువాన కాక మంచు కురిసినను చాలు. మీరు చేయునదంతయు అల్లాహ్ చూచును.

మరో సూక్తి ఈ విధముగా గలదు. షైతాన్ మీమ్ములను దారిద్ర్యము నుండి భయపెట్టును. పాపానుభవమునకు మిమ్ములను ఆదేశించును. క్షమాగుణ భరితుడైన అల్లాహ్ మీకు వరము. అనుగ్రహమును ప్రసాదించునని వాగ్దానము చేయును. అల్లాహ్ సర్వ వరప్రదాత, సర్వజ్ఞుడు.

ఇలా సుదూర ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజల విశ్వాసం, నమ్మకం ఏవిధముగా అభివృద్ధి చెందుతుందో చూడండి. వారిలో ఉన్నటువంటి ఈ విశ్వాసం, దేవునిపై, అతని వాగ్దానలపై గల నమ్మకం ఇతరులను ఇస్లాంగూర్చి ఆలోచించునట్లు చేస్తుంది. అల్లాహ్ తాలా వారి విశ్వాసాన్ని, నమ్మకాలను పెంచును గాకా! ఎల్లప్పుడు వారిని తన కరుణా నీడలో పెంచుకొనుగాకా!.

అల్లాహ్ తఆలా శుభములతో కూడిన ఈ సంఘటనలను ప్రస్తావించిన తర్వాత ఇప్పుడు నేను తహ్రీకె జదీద్ నూతన సంవత్సరమును ప్రకటించుచు గత సంవత్సర కొన్ని వివరములను తెలుపుతాను.

ఈ సంవత్సరం నవంబర్ 1వ తేదీ నుండి 85వ సంవత్సరం ప్రారంభమగుచున్నది. అందిన నివేదికల ప్రకారము గత సంవత్సరం 12.79 మిలియన్ పౌండ్ల కంటే అధికంగా వినమ్రులు త్యాగము చేయుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించెను. అనగా ఒక కోటి 27 లక్షల 93 వేల పౌండ్లు. ఇది గత సంవత్సరం కంటే 2 లక్షల 12 వేల పౌండ్లు అధికం. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు అగమ్యగోచరంగా మారి అనేక దేశాల కరెన్సీ విలువ తగ్గినను అల్లాహ్ తఆలా ఎంతగానో అనుగ్రహించెను.

త్యాగము పరంగా భారత్‌లోని పది పెద్ద జమాఅతులు ఇట్లు గలవు. (1) ఖాదియాన్, పంజాబ్ (2) హైద్రాబాద్, తెలంగాణ (3) పత్తపిరియం, కేరళ (4) చెన్నై, తమిళనాడు (5) కాలికట్, కేరళ (6) బెంగంళూరు, కర్ణాటక (7) కోల్కత, బంగాల్ (8) పైంగాడి, కేరళ (9) కన్నూర్ టౌన్, కేరళ (10) యాద్గీర్, కర్ణాటక.

భారత దేశములోని రాష్ట్రాల వారీగా త్యాగములో ప్రథమ (1) స్థానంలో కేరళ (2) కర్ణాటక (3) తమిళనాడు (4) తెలంగాణ (5) జమ్మూ కశ్మీర్ (6) ఒడిశా (7) పంజాబ్ (8) బంగాల్ (9) ఢిల్లీ (10) మహారాష్ట్ర.

ఈ ధన త్యాగములు చేయువారందరి ధనము, కుటుంబములో అల్లాహ్ తఆలా అనంత శుభములు ప్రసాదించుగాక! (ఆమీన్).

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 09 నవంబర్ 2018 ( 09 నబువ్వత్ 1397 హి.షు) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

مَثَلُ الَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمْ فِيْ سَبِيْلِ اللهِ كَمَثَلِ حَبَّةٍ اَنْۢبَتَتْ سَبْعَ سَنَابِلَ فِيْ كُلِّ سُنْۢبُلَةٍ مِّائَةُ حَبَّةٍ ؕ وَاللهُ يُضٰعِفُ لِمَنْ يَّشَآءُ ؕ وَاللهُ وَاسِعٌ عَلِيْمٌ ○ اَلَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمْ فِيْ سَبِيْلِ اللهِ ثُمَّ لَا يُتْبِعُوْنَ مَآ اَنْفَقُوْا مَنًّا وَّلَآ اَذًى ۙ لَّهُمْ اَجْرُهُمْ عِنْدَ رَبِّهِمْ ۚ وَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُوْنَ (البقرة:263،262)

وَمَثَلُ الَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمُ ابْتِغَآءَ مَرْضَاتِ اللهِ وَتَثْبِيْتًا مِّنْ اَنْفُسِهِمْ كَمَثَلِ جَنَّةٍۢ بِرَبْوَةٍ اَصَابَهَا وَابِلٌ فَاٰتَتْ اُكُلَهَا ضِعْفَيْنِ ۚ فَاِنْ لَّمْ يُصِبْهَا وَابِلٌ فَطَلٌّ ؕ وَاللهُ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ (البقرة:266)

اَلشَّيْطٰنُ يَعِدُكُمُ الْفَقْرَ وَيَاْمُرُكُمْ بِالْفَحْشَآءِ ۚ وَاللهُ يَعِدُكُمْ مَّغْفِرَةً مِّنْهُ وَفَضْلًا ؕ وَاللهُ وَاسِعٌ عَلِيْمٌ (البقرة:269)

لَيْسَ عَلَيْكَ هُدٰىهُمْ وَلٰكِنَّ اللهَ يَهْدِيْ مَنْ يَّشَآءُ ؕ وَمَا تُنْفِقُوْا مِنْ خَيْرٍ فَلِاَنْفُسِكُمْ ؕ وَمَا تُنْفِقُوْنَ اِلَّا ابْتِغَآءَ وَجْهِ اللهِ ؕ وَمَا تُنْفِقُوْا مِنْ خَيْرٍ يُّوَفَّ اِلَيْكُمْ وَاَنْتُمْ لَا تُظْلَمُوْنَ (البقرة:273)

اَلَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمْ بِالَّيْلِ وَالنَّهَارِ سِرًّا وَّعَلَانِيَةً فَلَهُمْ اَجْرُهُمْ عِنْدَ رَبِّهِمْ ۚ وَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُوْنَ (البقرة:275)

అల్‌బఖరహ్ అధ్యాయములోని సూక్తులను నేనిప్పుడు పఠించినాను. ధన త్యాగ ప్రస్తావన ఇందులో గలదు. వరుసగా అల్లాహ్ తఆలా ఇచట త్యాగములను ప్రస్తావించెను. వాటి అనువాదమిట్లు గలదు.

తమ సంపదను అల్లాహ్ ఆశయము కొరకు వినియోగించు వారిని ఒక ధాన్య బీజముతో పోల్చవచ్చును. ఒక ధాన్య బీజము ఏడు కంకులై, ఒక్కొక్క కంకి నూరు ధాన్యపు గింజలకు కారణమగును. అల్లాహ్ తనకు ప్రీతి పాత్రుడైన వానికి అధికాధికమైన ఫలితములను అందించును. అల్లాహ్ సర్వ వరప్రదాత, సర్వజ్ఞుడు.

రెండవ సూక్తి అనువాదం ఇలా గలదు. సంపదను అల్లాహ్ ఆశయము కొరకు వినియోగించి ఉపకారములు చేసితిమని ఎవరు గొప్పలు చెప్పుకొనరో, కష్టపెట్టరో అట్టి వారి ప్రతిఫలము వారి ప్రభువు చెంత నున్నది. వారికి భయముండదు, వారికి దుఃఖముండదు.

మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. అల్లాహ్ ప్రీతిని కోరుచు, తమ ఆత్మలను శక్తిమంతములను చేసుకొనుటకు (తమ సంపదను) వినియోగించువారి స్థితి ఎత్తైన ప్రదేశము నందున్న ఉద్యానవనము వంటిది. ఆ తోటపై పెనువాన కురిసినప్పుడు అది అధికాధిక ఫలములను అందించెను. పెనువాన కాక మంచు కురిసినను చాలు. మీరు చేయునదంతయు అల్లాహ్ చూచును.

మరో సూక్తి ఈ విధముగా గలదు. షైతాన్ మీమ్ములను దారిద్ర్యము నుండి భయపెట్టును. పాపానుభవమునకు మిమ్ములను ఆదేశించును. క్షమాగుణ భరితుడైన అల్లాహ్ మీకు వరము. అనుగ్రహమును ప్రసాదించునని వాగ్దానము చేయును. అల్లాహ్ సర్వ వరప్రదాత, సర్వజ్ఞుడు.

మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. వారికి

మార్గదర్శనము చేయుట నీ కర్తవ్యము కాదు. అల్లాహ్ తనకు ప్రీతి పాత్రుడైన వానికి మార్గదర్శనము చేయును. సంపదలో నుండి మీరు ఏమి వినియోగించినను మీకే లాభమగును. అల్లాహ్ అభిమానము సంపాదించుటకే మీరు వినియోగింతురు. మీరు వినియోగించిన దంతయు మీకు సంపూర్ణముగా తిరిగి లభించును. ఎన్నడూ మీకు అన్యాయము చేయబడదు.

మరో సూక్తిలో ఇలా గలదు. తమ సంపదను రాత్రియందును, దినమునందును, రహస్యముగను, బహిరంగముగను వినియోగించు వారి ప్రతిఫలము వారి ప్రభువు వద్ద నున్నది. వారికి భయముండదు, దుఃఖమూ వుండదు.

ధన త్యాగములను ప్రస్తావించుచు ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. " దైవ మార్గములో వినియోగించండని నేను పదే పదే చెప్పుచున్నది అల్లాహ్ తఆలా ఆదేశముతోనే చెప్పుచున్నాను..... ఇస్లాంను ఇతర మతములు వేటాడుచున్నాయి. ఇస్లాంను నామరూపాల్లేకుండా చేయాలని వారు ఆశించుచున్నారు. ఇటువంటి దీన స్థితి ఏర్పడినను మనము ఇస్లాం ప్రగతి కొరకు ముందడుగు వేయకూడదా? ఇందు కొరకే అల్లాహ్ తఆలా ఈ సంస్థను స్థాపించెను. దీని అభివృద్ధి కొరకు ప్రయత్నించుట అల్లాహ్ తఆలా ఆదేశము, అభీష్టమును ఆచరించుటయే అగును. అల్లాహ్ తఆలా కొరకు ఇచ్చిన వ్యక్తికి కొన్ని రెట్లు పెంచి ఇస్తాననే వాగ్దానము కూడ అల్లాహ్ తఆలా చేసెను. ఇహలోకములోనే అతనికి ఎంతో లభించును. మృతి చెందిన తర్వాత ఎంత సుఖము కలుగునో పరలోక ఫలితము కూడ చూడును."
(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 393-394 ఎడిషన్ 1985 ప్రచురణ ఇంగ్లాండ్).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తాలా స్వచ్ఛమైన అభిమానం గల సమాజంను ప్రసాదించడం జరిగింది. వారు తమబరి (అ) పిలుపును ఆలకించి, ఆచరించి త్యాగములు చేసిరి. ఈ త్యాగాలను గూర్చి తెల్పుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒకచోట ఇట్లనిరి.

"మన జమాఅత్‌లో అధికంగా పేదలే వున్నారు. ఇది పేదల జమాఅత్ అయినను నేను వారిలో సత్యము, సేవాదృక్పథమును చూచుచున్నాను. ఇస్లాం అవసరాలను గ్రహించి అందు కొరకు వారు ఖర్చు చేయుటకు వెనుకాడరు."( మల్ఫూజాత్ సంపుటి 8, పుట 25 ఎడిషన్ 1985 ప్రచురణ ఇంగ్లాండ్)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేత స్థాపించబడిన జమాఅత్ సభ్యులకు అల్లాహ్ తాలా కేవలం తమరి జీవితంలోనే త్యాగాలు, స్వచ్ఛత మొ॥లగు వాటిలో అభివృద్ధి చెందిపజేయకుండా జమాఅత్ స్థాపించబడి 130 సంవత్సరములు గడిచిన తర్వాత కూడ తన వాగ్దానము మేరకు ధర్మము కొరకు తమ శక్తి మేరకే కాక కొన్ని సార్లు తమ శక్తియుక్తులను మించి త్యాగములు చేయు వినమ్రులను అల్లాహ్ తఆలా ఈ జమాఅత్‌నకు ప్రసాదించుచున్నాడు. ఆయా ప్రమాణాలను పూర్తి చేయడమే కాక అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ప్రస్తావించిన వాగ్దానములను పూర్తి చేయుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా అల్లాహ్ తఆలా స్థాపించిన జమాఅత్‌లోనే ఈ ప్రామాణికము గలదు. ఇందుకు కొన్ని ఉదాహరణలు ప్రస్తావింతును . ప్రపంచ నలుమూలలో వ్యాపించివున్న వారి సంఘటనలు ఇవి. వీరు ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చుచు తమ ధనమును త్యాగము చేయుటకు ప్రతిక్షణం సిద్ధముగా వున్నారు.

మొదట కేమ్రోన్ సంఘటనను ప్రస్తావించెదను. అక్కడి ముఅల్లిమ్ గారు ఈ విధముగా వ్రాసిరి. వేస్టన్ రీజన్ లో గల మార్తా అను ఒక జమాఅత్‌లో తహ్‌రీకే జదీద్ చందా కోసం వెళ్ళినప్పుడు అక్కడి సదర్ సాహెబ్ ఉస్మాన్ గారు జమాఅత్ సభ్యులను ప్రోగు చేసి ముఅల్లిమ్ గారు తహరీకే జదీద్ చందా కోసం వచ్చారు కావున అందరు తమ శాయశక్తుల చందా చెల్లించాలని తెలుపుచూ మరల ఇట్లనిరి. నేటి నుండి రెండు సంవత్సరాల పూర్వము ఇక్కడ నేను ఒంటిరిగా లేదా ఒకరిద్దరు కలసి మస్జిద్‌లో నమాజ్ చేసుకునేవారము. కాని జమాఅత్ అహ్మదియ్య మన గ్రామములోకి వచ్చిన తరువాత, మనం ఆ జమాఅత్‌ను స్వీకరించిన తరువాత మన మస్జిద్ నమాజ్ సల్పువారితో నిండిపోతున్నది. కొన్ని సార్లు మన మస్జిద్‌లో చోటు లేక పోవడం వలన నమాజ్ సల్పుటకు వచ్చువారు మస్జిద్ బయటయే నమాజ్ సల్పుచున్నారు. ఈ మార్పు కేవలం అహ్మదియ్య జమాఅత్ ఇక్కడి రావడం వలనే సాధ్యమైనది. అందుకే మనం జమాఅత్ కార్యక్రమాలలో ఉత్సాహంతో పాల్గొనాలి.

జమాఅత్ అహ్మదియ్య ద్వారా వారిలో కలుగుతున్న ఈ మార్పు అనగా నమాజ్‌లలో, ధన త్యాగాలలో ప్రగతి సాధించడం ఒక విచిత్రమైన మార్పు. ఈ మార్పు నిశ్చయముగా ఆరాధనలలో ఆసక్తి చూపని, మరియచు పరిస్థితులు చక్కగా ఉన్నప్పటికి ధన త్యాగాల వైపు శ్రద్ధ చూపని పూర్వ అహ్మదీయులకు శ్రద్ధ కల్పించునవే అగును.

మరల కేమ్రోన్ నుండి అబూబకర్ అను మరొక ముఅల్లిమ్ గారు ఇలా వ్రాసిరి. కేమ్రోన్‌కు పూర్తిగా ఉత్తరములో ఉన్నటువంటి మాడేబూ జమాఅత్‌లో తహరీకే జదీద్ చందా వసూలు చేయుటకు వెళ్ళాము. అక్కడ ఇంటింటికి వెళ్ళి నూతన అహ్మదీయులకు చందాను గూర్చి తెలుపడం జరిగింది. ఆ సమయంలో ఒక అహ్మది ఉస్మాన్ గారు ఇట్లు తెల్పిరి. మీరు గత సంవత్సరము చందాను గూర్చి ప్రోత్సహించి వెళ్ళినప్పుడు నేను ఈ సంవత్సరము 10వేల ఫ్రాంక్ సీఫా చెల్లించాలని మరియు వాటికి తోడుగా మొక్కజొన్నలు కూడ బహుమానంగా ఇచ్చెదనని సంకల్పించాను. ఆ తరువాత కొన్ని రోజులకు నా కుమారుడు కస్టమ్ డిపార్ట్‌మెంట్‌లో ఇంటర్వ్యూకు వెళ్ళాలని భావించెను. అందుకు చాలా ధనం కావలెను. అక్కడి మూడవ ప్రపంచ దేశాలలో ఉద్యోగం పొందుటకు అక్కడి అధికారులకు ఎంతో కొంత డబ్బును ముట్టజెప్పాలి. అందుకే నేను నా కుమారుడితో నేను పేదవాడిని, నేను అంత పెద్ద మొత్తంలో నీ కోసం ధనమును సమకూర్చలేను. నా వద్ద కేవలం 10వేల ఫ్రాంక్ సీఫా మాత్రమే ఉన్నాయి. వాటిని కూడ నేను తహరీకే జదీద్ చందాలో చెల్లించాలని సంకల్పించాను. కావున నీవు వెళ్ళుము, నీ ఉద్యోగము కొరకు ఇంటర్వ్యూ ఇచ్చిరమ్ము. ఆపై అల్లాహ్ తాలా నీకు సహకరించునని తెలిపాను. ఉస్మాన్ గారు మరల ఇట్లనిరి. ఆ తరువాత నేను ఆ ధనమును చందాగా చెల్లించాను. కొన్ని రోజులకు తాను ఇంటర్వ్యూలో ఎంపికైనానని, త్వరలోనే ఉద్యోగంలో చేరబోవుచున్నానని పట్టణంలో గల నా కుమారుడి నుండి నాకు ఫోన్ వచ్చింది. అల్లాహ్ తాలా అక్కడ అధికారుల హృదయాలను ఎంతగా మార్చివేశాడనగా, ఎంతో ధనమును ఇచ్చుటకు సిద్ధముగా ఉన్నవారికి ఉద్యోగం లభించలేదు. కాని వీరి కుమారుడికి వారి దుఆల వలన, వారి సత్సంకల్పం వలన వారి త్యాగస్ఫూర్తి వలన అల్లాహ్ తాలా వారి కుమారుడికి ఉద్యోగం ఇప్పించెను.

మరల ఘేంబియా యొక్క అమీర్ గారు ఇట్లు వ్రాసిరి. నియామి జిల్లాలో గల ఒక గ్రామములో తహ్‌రీకే జదీద్ చందాను గూర్చి తెలుపుటకు ఒక కార్యక్రమాన్ని నిర్వహించాము. ఆ కార్యక్రమములో నూతన అహ్మదీయులందరిని ఈ తహరీకే జదీద్ చందాలో భాగస్వాములని చేయాలని ఖలీఫా గారు ఆదేశించారని వారికి తెలుపడం జరిగింది. ఫలితముగా ఆ కార్యక్రమములో పాల్గొన్న సభ్యులందరు చందాలను చెల్లించసాగిరి. ఆ నూతన అహ్మదీయులలో ఒక మహిళ కోజాబాయే గారు ఆ కార్యక్రమములోనే తన వద్ద ఉన్నటువంటి 20 డిలాసీలు చందాగా చెల్లించింది. ఆ సమయంలో వారి వద్ద కేవలం 20 డిలాసీలు మాత్రమే ఉండెను. ఆ ధనాన్ని వారు ఏదేని ఆపద సమయంలో ఖర్చుచేయుటకు పొదుపుచేసుకొని యుండిరి. ఆ మహిళ ఇట్లు తెల్పిరి. వారు ఆ కార్యక్రమము నుండి ఇంటికి చేరుకున్న తరువాత వారి బంధువులు ఒకరు నాకు 500 డిలాసీలు కానుకగా ఇచ్చివెళ్ళారు. కావున మరుసటి రోజు ఉదయం ఆ మహిళ మస్జిద్‌కు చేరుకొని మరో 50 డిలాసీలను చందాగా చెల్లించి ఇట్లనిరి. ఈ ధనము కేవలం నాకు చందా శుభముల వలన మాత్రమే లభించినది. తిరిగి చెల్లించెదనని అల్లాహ్ తాలా చేసినటువంటి వాగ్దానము వలన కూడ వారి విశ్వాసం, నమ్మకం రెండు పటిష్టం కాసాగాయి. అల్లాహ్ తాలా నాకు వెంటనే తిరిగి ఇచ్చుననే ఆలోచనతో ఆ మహిళ చందా చెల్లించలేదు. అయినా కూడ అల్లాహ్ తాలా అరువును ఉంచుకోలేదు.

మరల బెనీన్ నుండి బూహికోc ముబల్లిఘ్ గారు ఇట్లు వ్రాసిరి. బూహికోc జమాఅత్ యొక్క సెక్రటరి మాల్ గారి జీవనాధారం మూడు చక్రాల మోటర్‌సైకిల్ లేదా రిక్షాపై ఆధారపడి యుండేది. ఆ వాహనం దొంగిలించబడింది. ఆఫ్రికాలో ఏదేని వస్తువు దొంగిలించబడినచో అది మరల లభించుట సాధ్యమైన పని కాదు. అతని మిత్రులు, అతని బంధువులు దొంగతనం గూర్చి విని అతనిని ఓదార్చుటకు వచ్చేవారు. ఆ సమయంలో కూడ అతనికి అల్లాహ్‌తాలాపై పూర్తి నమ్మకం ఉండేది. వారిట్లనే వారు . అల్లాహ్ తాలాపై నాకు పూర్తి నమ్మకం ఉన్నది. ఎందుకనగా నేను పేదవాడిని. మోటర్ సైకిల్ నడుపుతూ నేను నా పిల్లలను పోషించుకుంటున్నాను. సమయం ప్రకారం నేను నా చందాను చెల్లిస్తుంటాను. కావున బహుశా మరేవరికో నా కంటే చాలా అవసరం ఉన్నట్లు ఉంది. అందుకే అల్లాహ్ తాలా తాత్కాలికముగా ఈ విధముగా చేసి ఉండవచ్చును. తద్వారా అతడు తన అవసరంను పూర్తిచేసుకొని ఆ తరువాత నాకు తిరిగి ఇచ్చివేయును. ఈ మాటలు విన్న తరువాత వారి బంధువులు బహుశా వీరికి దొంగతనం వలన చాలా బాధ కల్గి ఉండవచ్చును. అందుకే అతని మేధస్సుపై ప్రభావం పడి ఉండవచ్చునని భావించేవారు. మొత్తానికి పద్ధతి ప్రకారం పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసి, ఎంతో ప్రశాంతముగా ఇంట్లో కూర్చోని ఉన్నాడు. రెండు వారాల తరువాత తన పొరుగున ఉంటూ రిక్షా నడుపుకే వ్యక్తి స్వయముగా ఘనీయూc గారికి ఫోన్ చేసి నేను నీ మోటర్ సైకిల్‌ను ఇక్కడ చూశాను. కాని దాని రంగు మాత్రం మార్చివేశారని చెప్పాడు. అందువలన వారు వెంటనే పోలీస్‌లకు సమాచారం అందించగా పోలీస్‌లు ఇద్దరిని వాహనపు కాగితాలను తీసుకొని పోలీస్ స్టేషన్‌కు రావాలని ఆదేశించారు. కాగితాలను పరిశీలించగా రెండవ వ్యక్తి వద్ద ఉన్న కాగితాలు తప్పుడు కాగితాలని అర్ధమైనవి. కావున వెంటనే పోలీస్‌లు ఆ రెండవ వ్యక్తిని రెండు రోజులలో ఈ వాహానానికి మొదటి రంగు వేయించమని, దాని సరిచేసి దాని అసలు యజమానికి అప్పగించమని ఆదేశించారు. ఆ విధముగా ఆ వాహనం మరల ఘనీయూc గారి చెంతకు చేరినది. వారు ఆ మోటర్‌సైకిల్‌ను తీసుకొని వెంటనే మిషన్ హౌజ్ చేరుకొని పూర్తి ఘటనను వివరించెను. ఆపై నా తహరీకే జదీద్ చందా చెల్లించవలసి యున్నది. కావున నేను పనికోసం వెళ్ళుచున్నాను. ఈ వారంలో ఎంత లాభం వచ్చినను నేను ఆ లాభంను చందాలో చెల్లించెదనని తెల్పి వెళ్ళెను. ఎందుకనగా చందా శుభముల వలనే నాకు ఈ మోటర్ సైకిల్ తిరిగి లభించింది. ఆ విధముగా వారు ఒక వారంలో 12వేల ఫ్రాంక్ సిఫా సంపాదించి చందా తహ్‌రీకే జదీద్‌లో చెల్లించెను. ఇది కూడ అల్లాహ్ తాలాపై నమ్మకం, విశ్వాసంను గూర్చిన ఒక విచిత్ర ఉదాహరణ.

భారత దేశము నుండి షహాబ్ గారు ఇన్స్‌పెక్టర్ తహ్‌రీకె జదీద్ ఇట్లు వ్రాసిరి. అహ్మదియ్యా జమాఅత్ చింతకుంటలో ఒక వనిత సోఫియా బేగం తన సోదరునితో ఇట్లు సమాచారము పంపిరి. నేను నా బాల్యములో తల్లితో కలిసి సమావేశములకు హాజరై గౌరవనీయ ఉలమాల ఉపన్యాసములు వినే దానిని. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు తహ్‌రీకె జదీద్‌ను స్థాపించినప్పుడు ఇందుకు ధన త్యాగము గురించి పిలుపున్చిరి. అప్పుడు చాలా మంది స్త్రీలు హుజూర్ గారికి తమ ఆభరణములు సమర్పించిరి. ఈ విశ్వాసభరిత సంఘటనను విన్నప్పుడల్లా నా వద్ద కూడ ఆభరణములుంటే నేను కూడ తహ్‌రీకె జదీద్ కొరకు సమర్పించుతానని కోరిక కలిగేది. కాని బీదరికము వలన నాకు ఇప్పటి వరకు సాధ్యము కాలేదు. ఇప్పుడు నా తల్లి మరణించిన తర్వాత వారి వారసత్వములో భాగంగా నాకు రెండు తులాల బంగారము లభించినది. నేను దానిని సమర్పించుచున్నాను. ఎందుకనగా తరువాత కాలంలో నా వద్ద ఆభరణాలు ఉంటాయో ఉండవో తెలియదు. మరల వారిట్లు తెల్పిరి. నీ వివాహం కావలసి యున్నది, నీకు ఆభరణాల అవసరము వచ్చునని, మేము ఇన్స్‌పెక్టర్‌గారు మరియు ప్రజలు ఆ యువతికి చాలా వరకు నచ్చజెప్పి చూశాము. కాని ఆ యువతి తన పట్టును వీడలేదు. ఆ రెండు తులాల ఆభరణమునపు నగదును తహరీకే జదీద్ చందాలో చెల్లినది. నేను గత జుమాలోనే అమెరికాలో యుండగా ఇట్లు చెప్పితిని. ఈ విషయమును నేను తరచుగా ప్రస్తావించుచుందును కూడ. అనగా పేదలు ధన త్యాగము చేయుచున్నారు. కాని మంచి స్థితిలో వున్న ధనికులు తమ త్యాగ ప్రామాణికములు ఎట్లున్నవో, అల్లాహ్ తఆలా విధించిన విధముగా వారి త్యాగములు యున్నవా లేవా అని కూడ తమ స్థితిగతులను పరిశీలించుకోవలెను. అప్పుడే అల్లాహ్ తఆలా ఆమోదించును.

భారత దేశము నుండే అనగా కర్ణాటక రాష్ట్రము నుండి మరో ఇన్స్‌పెక్టర్ తహ్‌రీకె జదీద్ ఇట్లు వ్రాసిరి. ఒక మిత్రుని చందా 2500 రూ॥ బాకాయా వుండెను. తహ్‌రీకె జదీద్ ఆర్థిక సంవత్సరము కొద్ది రోజుల్లోనే ముగించు చున్నందున చందా చెల్లించాలని వారితో కోరబడెను. అందుకు వారిట్లు తెలిపిరి. గత మూడు నెలల నుండి వర్షాల వలన పని దొరకడం లేదు. ఆదాయ మార్గములు కూడ కనిపించడం లేదు. అందుకు ఇన్స్‌పెక్టర్ ఇలా తెల్పిరి. బదులుగా చెల్లించుటకు సంకల్పించి అల్లాహ్ తఆలాతో దుఆ చేయగలరని నేను వారికి చెప్పి అక్కడి నుండి వేరే చోటుకి వెళ్ళిపోయాను. వేరే ప్రాంతము పర్యటించి సాయంత్రం తిరిగి అక్కడికి రాగా వారు స్వయంగా మిషన్ హౌజ్ వచ్చి, తమ చందా మొత్తం చెల్లించిరి. ఇంత తొందరగా ఇదెలా సాధ్యమైనదని నేను వారితో అడగగా వారిట్లు సమాధానము చెప్పిరి. ఇది నేను చెల్లించాలని చేసుకున్న సంకల్ప శుభఫలితము. పైగా అల్లాహ్ తాలా అనుగ్రహము వలన నేను దుఆ కూడ చేశాను. ఒక వ్యక్తి నాకు డబ్బు ఇవ్వవలసి వుండెను. చాలా నెలల నుండి నేను అతన్ని అడుగుచుంటిని. కాని అతడివ్వడం లేదు. నేడు అతడు స్వయంగా నా ఇంటికి వచ్చి నగదు తిరిగి ఇచ్చి వేసెను.

మరల తంజానీయా నుండి ముబుఅల్లిమ్ మూసా గారిట్లు వ్రాసిరి. దారుస్సలామ్ జమాఅత్‌లో ఒక ప్రగాఢ విశ్వాసం గల అహ్మది మిత్రులు ఉండిరి. జమాఅత్ కార్యాలయంలో కూడ సేవలందించు చుండిరి. ప్రతి సంవత్సరము వారు తమ మరియు తమ కుటుంబ సభ్యుల వఖ్ఫేజదీద్ మరియు తహ్‌రీకే జదీద్ చందాలను రమజాన్ మాసంలో చెల్లించాలని ప్రయత్నించేవారు. కాని ఈ సంవత్సరము వారు తమ కుటుంబ పరిస్థితుల కారణం గా చెల్లించలేక పోయారు. ఈ కారణం చేత వారు చాలా బాధపడేవారు. ఏ విధముగా తన కంటూ ఒక మార్గమును చూపమని వారు అల్లాహ్ తాలాతో దుఆ చేసేవారు. మరల వారిట్లనిరి. పండగ సందర్భమున జమాఅత్ సేవకులకు జమాఅత్ తరుపునా పండుగా కానుక లభిస్తుంది. పండగ కానుకగా లభించే ధనమును పండగ అవసరాలు తీర్చుకునే బదులు చందాగా చెల్లించాలని నిశ్చయించుకొనిరి. అందువలన వారు కానుకను లెక్కలేసుకోగా ఆ మొత్తమును చెల్లించినా కూడ మరి కొంత చెల్లింపు మిగులుతుంది. అందువలన వారు మరల అల్లాహ్ తాలాతో తాను చేసిన వాగ్దానమును పూర్తిగా చెల్లించు మార్గములను చూపమని దుఆ చేసిరి. అందుకు ప్రతి సంవత్సరము వారికి లభించే కానుకల అంచనాలకు మించి ఈ సంవత్సరము వారికి పండగ కానుకలు లభించాయి. ఫలితముగా వారు తమ పూర్తి చందాను వాగ్దానము ప్రకారం చెల్లించిరి.

మాస్కో నుండి ముభల్లిఘ్ రిజ్వి గారిట్లు వ్రాసిరి. ఒక నూతన అహ్మదీయ మిత్రులు వాదమ్ గారు రష్యాలోని సుదూర ప్రాంతమైన బూరియాతియా వాస్తవ్యులు. వీరికి 2017లో అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యము లభించినది. ఈ సంవత్సరము వారు అహ్మదీయ సోదరులను కలుసుకొనుటకు, మరియు శిక్షణ, తరగతుల నుండి ప్రయోజనం పొందుటకు మార్చిలో ఒక మాసం కొరకు పర్యటించుటకు మాస్కోకు వచ్చిరి. వీరు నిరుపేద కుటుంబానికి చెందినవారు. ఆర్థిక ఇబ్బందుల వలన కొన్ని సందర్భాలలో దుర్భర స్థితిని కూడ గడుపవలసి వచ్చేది. మాస్కోలో వారు ఉన్న సమయంలో ప్రతి రోజు ఇషా నమాజ్ తరువాత వారికి జమాఅత్ ధన త్యాగ శుభములను గూర్చి విపులీకరించి చెప్పేవారము. ఆ క్రమంలోనే కొంత చందాను చెల్లించమని కూడ ప్రోత్సహించడం జరిగింది. వారి పరిమిత సౌకర్యాలు, సంక్లిష్టత వలన 50 రూబెల్ చందా చెల్లించినను వారిది చాలా గొప్ప త్యాగమని భావించాము. మరుసటి రోజు ఫజర్ నమాజ్ తరువాత వారు వఖ్ఫే జదీద్ మరియు తహ్‌రీకే జదీద్ కొరకు 2వేల రూబెల్‌ను చందాగా చెల్లిండం జరిగింది. ఆపై ఈ చందాను స్వీకరించమని కోరుచూ ఇంతకు ముందే ఈ చందాను నేను ఎందుకు చెల్లించలేదని, సమయం చాలా

గడిచిపోయిందని, నేను అహ్మదియ్యత్‌ను స్వీకరించి 18 మాసములు గడిచిపోయాయని ఆవేదనను వ్యక్తపర్చారు. ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసిరి. వారి పరిస్థితుల దృష్ట్యా ఇది వారి గొప్ప ధన త్యాగమనబడును.

ఇది త్యాగాల ప్రామాణికము. వీరిని గూర్చియే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు తెల్పిరి. " వారి స్వచ్ఛత, విధేయతను చూసినచో ఆశ్చర్యము వేయును." (మల్ఫూజాత్ సంపుటి 10, పుట 334, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్ )

మరల మాస్కోకు చెందిన ముభల్లిఘ్ గారే ఈ విధముగా వ్రాసిరి. మాస్కో జమాఅత్‌కు చెందిన ఒక సభ్యుడు చాలా కాలం నుండి మాస్కోలోని వివిధ శాఖలలో ఉద్యోగం చేస్తున్నాడు. ప్రస్తుతం వారు ఉద్యోగం చేస్తున్న సంస్థను గూర్చి ఇలా తెల్పుచున్నారు. ఇంటర్వ్యూ చేయుచున్న సమయంలో ఆ సంస్థ యజమానురాలు ఈ సంస్థలో జీతాలు పెరుగవని, మీకు లభించే జీతంతోనే ఉద్యోగం చేస్తున్నంత కాలం జీవితంను గడుపుకోవలసి ఉంటుంది కావున మీకు ఈ జీతం సంతృప్తి నిచ్చినచో మీరు ఉద్యోగంలో చేరండి లేనిచో మరొక ఉద్యోగం చూసుకోండని తెల్పినారు. వారిట్లు తెల్పిరి. నేను ఉద్యోములో చేరాను. కొంత కాలము తరువాత తహ్రీకే జదీద్ మరియు వఖ్ఫేజదీద్ చందాలను గూర్చి ప్రోత్సహించడం జరిగింది. నేను ఆ ప్రోత్సహకాలలో క్రమం తప్పకుండా చందా చెల్లించేవాడిని. కొన్ని రోజులలోనే వ్యవస్థపాకులు నన్ను పిలిచి, ఎలాంటి కారణం తెలువకుండానే నా జీతంలో 5వేల రూబల్ పెంచుతున్నట్లు తెల్పినారు. కావున ఇది కేవలం అల్లాహ్ తాలా మార్గంలో చందా చెల్లించిన ఫలితమేనని మరే విధమైన ప్రాపంచిక కారణం కాదని గ్రహించాను. ఈ విషయాన్ని నేను అహ్మదియేతరుల మిత్రులకు తెల్పినచో వారు ఈ విషయాన్ని అర్థం చేసుకునేవారు కాదు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించువారు అల్లాహ్ తాలా కేవలం తన అనుగ్రహం వలన ఎలాంటి ప్రాపంచిక కారణం లేకుండా తన మార్గములో ధన త్యాగము చేయడం వలన ఈ శుభములను అందించునని బాగా అర్థం చేసుకోగలరు.

బెనీన్ రీజన్‌లోని అల్ అడాకే ముభల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. ఈ రీజన్‌లోని ఫాంజి జమాఅత్‌లో అల్లాహ్ తాలా అనుగ్రహము వలన మస్జిద్ కూడ నిర్మించడం జరిగింది. ఈ జమాఅత్ సదర్ గారు కమ్మరిపని చేయును. వారిని తహ్రీకే జదీద్‌లో చందా చెల్లించమని కోరగా వారు తమ చందా వాగ్దానమును పెంచుతు, ప్రస్తుతం చేతి నిండా పని లేదని తెల్పిరి. కొన్ని రోజుల తరువాత వారే స్వయముగా ఫోన్ చేసి నేను 10వేల ఫ్రాంక్ సీఫాను చందాగా చెల్లించాలనుకుంటున్నాను కావున మీరు రషీద్ వ్రాయమని కోరిరి. వారిట్లనిరి. నేను వాగ్దానము చేసిన తరువాత అల్లాహ్ తాలా చాలా అనుగ్రహములను కురిపించాడు. ఫలితముగా నాకు చేతి నిండా పని దొరికింది. అందువలన నేను 10వేల ఫ్రాంక్ సీఫా చెందాగా చెల్లించుచున్నానని తెల్పిరి. ముభల్లిఘ్ గారు మరల ఇట్లు వ్రాసిరి. ఆ చందా చెల్లించిన 15 రోజుల తరువాత మరల వారు ఫోన్ చేసి అల్లాహ్ తాలా అనుగ్రహములు మరల అధికముగా కురుస్తున్నాయి. ఎంతగా అనగా నేను ఒప్పుకున్న సమయానికి వారి పని చేసి ఇవ్వగలనా లేదా అనే భయం నన్ను పట్టుకున్నది. చాలా పెద్ద పని దొరికింది. ఇది కేవలం అల్లాహ్ తాలా మార్గంలో చందా చెల్లించిన శుభముల ఫలితము. మొత్తానికి అల్లాహ్ తాలా వీరికి తన వాగ్దానమునకు మించి అనుగ్రహించడం జరిగింది. అది కూడ వెనువెంటనే.

మాలి నుండి సీగూ రీజన్ ముభల్లిఘ్ గారిట్లు వ్రాసినారు. ఒకరోజు ఒక అంధమహిళ కొంత ధనమును చందా కొరకు పంపుచూ ఇకపై ప్రతినెల చందా డబ్బును స్వయముగా మిషన్ హౌజ్‌కు పంపెదనని సందేశమును కూడ పంపినారు. అందుకు గల కారణంను వారిని అడిగి తెలుసుకోగా వారిట్లు సమాధానమిచ్చిరి. అల్లాహ్ తాలా కొందరికి అధికముగా అనుగ్రహించాలనే ఉద్దేశముతో కొందరికి తానే స్వయముగా శ్రద్ధ కల్పించి త్యాగము చేయిస్తాడు. మరల ఇట్లు తెల్పిరి. నేను రెండు రోజుల క్రితం ఒక స్వప్నమును చూశాను. నేను పడుకొని ఉండగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నన్ను మేల్కొల్పి చందా చెల్లించమని సూచించిరి. ఫలితముగా నేను స్వప్నములోనే మిషన్ హౌజ్ చేరుకొని 5వేల ఫ్రాంక్‌సీఫాను చందాగా చెల్లించాను. ఆ తరువాత నేను మేలుకున్నాను.

బొర్కినాఫాసు నుండి ముబారక్ మునీర్ ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. పేగో జమాఅత్‌లోని ఒక వినమ్రులైన అహ్మదీ అల్‌హాజ్ ఇబ్రాహీమ్ ఇద్దరు కుమారులు కొంత కాలము నుండి అనారోగ్యముతో బాధపడుచుండిరి. ఎంత చికిత్స చేయించినా ఆరోగ్యము మెరుగు పడడం లేకుండెను. ఒక రోజు మన ముఅల్లిమ్ గారు వారికి ధన త్యాగము గురించి చెప్పిరి. వారు తమ స్థోమత మేరకు చందా చెల్లించి, ఓ అల్లాహ్! నా త్యాగములను ఆమోదించి, నా కుమారులకు త్వరగా ఆరోగ్యము ప్రసాదించమని దుఆ చేసిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము కొన్ని రోజుల తర్వాతనే వారి కుమారుల ఆరోగ్యము మెరుగుపడెను. ఒక కుమారుడు పూర్తిగా స్వస్థత పొందెను. రెండో కుమారుని ఆరోగ్యము కూడ కొంత మేరకు మెరుగుపడెను. అల్లాహ్ తఆలా ఈ త్యాగమును ఆమోదించుచు ఈ శుభములు అందించెనని వారికి పూర్తి నమ్మకం కలుగెను.

మరల బొర్కినాఫాసు నుండి బూబూ పట్టణపు సెక్రటరి వసియ్యత్ ఇట్లు వ్రాసిరి. నేను వసియ్యత్ చందా క్రమం తప్పకుండా చెల్లించేవాడిని. కాని తహ్రీకే జదీద్ మరియు వఖ్ఫేజదీద్ చందాలను ఆలస్యంగా చెల్లించేవాడిని, ఒకసారి వారు నా జుమ ప్రసంగమును విన్న తరువాత సంవత్సరము పూర్తి కాకముందే ఎందుకు చందాలను పూర్తిగా చెల్లించకూడదనే ఆలోచన కల్గినది. ఆ విధముగా వారు చందా చెల్లించిన తరువాత ఒకరోజు వారు స్వప్నములో ఈ విధముగా చూశారు. తెల్లని దుస్తువులు ధరించిన ఒక వ్యక్తి నాకు తాళములు ఇచ్చుచున్నాడు. ఆ సమయంలో నాకు ఆ స్వప్నం అర్థం కాలేదు. కాని కొన్ని రోజుల తరువాత నా సోదరుని నుండి నీవు హజ్ చేయుటకు సిద్ధముగా ఉండుమని, నేనే నీ ఖర్చులన్నింటిని భరిస్తానని సందేశము అందించినాడు. ఈ విధముగా ధన త్యాము చేయడం వలన అల్లాహ్ తాలా హజ్ చేయు అవకాశమును కల్పించెను.

జర్మని నుండి సెక్రటరి తహ్రీకే జదీద్ ఈ విధముగా వ్రాసారు. బోర్కిన్ జమాఅత్ కు చెందిన ఒక మిత్రులు తహ్రీకే జదీద్ చందాలో 900ల యూరోను అధనముగా చెల్లించు వాగ్దానం చేసెను. ఈ మిత్రుడు ఇట్లు తెలిపెను. నేను వాగ్దానము చేసిన మరుసటి రోజు నేను ఫర్మ్‌లో చేరుకోగా, మా అధికారినాతో నీజీతం100 యూరోలు పెంచుతున్నాని తెలిపాడు. ఫిబ్రవరి నుండి అక్టోబర్‌కు లెక్కవేయగా అవి 900 యూరోలు అయినాయి. అల్లాహ్ తాలా అందుకు తగిన ఏర్పాట్లు చేయునని నాకు నమ్మకం ఉండేది. కాని కేవలం 24 గంటలలోనే అతడు ఈ విధముగా ఏర్పాటు చేస్తాడని నేను ఆలోచించలేదు.

జర్మనికి చెందిన సెక్రటరి తహ్రీకే జదీద్ ఈ విధముగా తెల్పినారు. ఒక మిత్రులు తమ స్థిర నివాసం కోసం చాలా ఇబ్బందులు పడుచున్నాడు. వారికి ధన త్యాగమును గూర్చి, మరియు తహ్రీకే జదీద్ చందా ప్రాముఖ్యతను గూర్చి నచ్చజెప్పడం జరిగింది. ఆ తరువాత కొన్ని రోజులకే ఆ మిత్రులు కలుసుకొని ఇలా తెల్పిరి. మీరు తహ్రీకే జదీద్ చందాను గూర్చి నాకు శ్రద్ధ కల్పించారు. నేను 100 యూరోలు చెల్లించుటకు వాగ్దానము చేసినాను. ఆ సమయంలో నా వద్ద కేవలం 20 యూరోలు మాత్రమే ఉన్నవి. కావున నేను ఆ 230 యూరోలను వెంటనే చందా చెల్లించి ఇంటికి వెళ్ళాను. ఇంటికి చేరుకోగానే నేను గతంలో పని చేసిన చోటు నుండి నీవు చేసిన పని డబ్బులు నీకు రావలసి యున్నది కావున నీవు వచ్చి నీడబ్బులను తీసుకొని వెళ్ళుమని ఫోన్ వచ్చినది. బహుశా 300 లేదా 400యూరోలు వచ్చునని నేను భావించాను. కాని అక్కడ నాకు లభించిన డబ్బులను నేను లెక్కించకుండానే నా జేబులో వేసుకున్నాను. ఆ తరువాత నేను ముందుగా తహ్రీకే జదీద్ మిగిలిన 80 యూరోల చందాను చెల్లించాను. ఆ తరువాత ఇతర ఖర్చుల కోసం డబ్బులు తీసుకున్నాను. ఆతరువాత కూడ నా వద్ద డబ్బులు మిగిలినవి. ఆ తరువాత లెక్క చూసుకున్నచో అక్కడి నుండి నాకు 1000 యూరోలు లభించినట్లు తెలిసింది. మరల ఇట్లనిరి. నేను 100 యూరోల చందాను చెల్లించగా అల్లాహ్ తాలా అంతకు 10 రెట్లు పెంచి నాకు అనుగ్రహించాడు. గతంలో నేను ఇటువంటి వాఖ్యలు విని, అల్లాహ్ తాలా తన దాసులతో

ఇలా వ్యవహరించుచున్నాడా అని ఆలోచించేవాడిని, కాని ఇప్పుడు నాకే అనుభవం వచ్చింది.

ఆయురికోస్ట్ ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. తహ్రీకె జదీద్ చందా గురించి నేనొక క్రొత్త జమాఅత్‌లో పర్యటించితిని. గత సంవత్సరమే వారందరు బైఅత్ చేసి వ్యవస్థలో చేరినారు. అక్కడ తహ్రీకె జదీద్ ప్రాముఖ్యత గురించి ఉపన్యాసము చేయబడెను. అందరు ఈ శుభకరమైన కార్యములో పాల్గొనాలని ఖలీఫతుల్ మసీహ్ ఉపదేశము కూడ తెలుపబడెను. మరుసటి రోజు ఫజర్ నమాజ్ తర్వాత జమాఅత్ సభ్యులు తమ తమ స్థాయిని బట్టి చందా చెల్లించిరి. ఇమామ్ మస్జిద్ కూడ ఈ సత్కార్యములో పాల్గొనిరి. తమ కుటుంబ సభ్యుల తరపున కూడ తహ్రీకె జదీద్ చందా చెల్లించిరి. అనంతరం వారి 6 సం॥ల కుమారుడు తన తండ్రి నుండి 100 ఫ్రాంక్ సీఫా తీసుకొని వచ్చి, ఇది నా చందా అని చెప్పెను. ఇంత చిన్న వయసులో ధన త్యాగము గురించి ఎంత శ్రద్ధ గలదోనని ఆ చిన్న బాలుని పట్ల మా ప్రేమానురాగాలు పెరిగిపోయెను. అల్లాహ్ తఆలా ఈ క్రొత్త అహ్మదీయుల త్యాగములను ఆమోదించి ఇహపరలోక శుభములు వారికి ప్రసాదించుగాక!

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. ఒక సందర్భములో ధన త్యాగమును గూర్చి ఒక మౌల్వీ మస్జిద్‌లో ప్రసంగించెను. అతని భార్య కూడ కూర్చొని ఉండెను. ఆ ప్రసంగం ఆమేపై చాలా ప్రభావంను చూపింది. ఇంటికి చేరుకొని మస్జిద్ లక్ష్యము కొరకు ఆమే కూడ తన ఆభరణాలను విప్పింది. అందుకు మౌల్వీగారు ఆ ఉపన్యాసం ప్రజల కొరకు గాని నీ కోసం కాదని, నీవు త్యాగము చేయవలసిన అవసరం లేదని తెలుపెను. (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 264-265, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్) కాని ఇక్కడ తయారు అవుచున్న హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమాజంలో కేవలం మౌల్వీలే గాకా వారి పిల్లలు కూడ ధన త్యాగములు చేస్తున్నారు.

ఇండోనేషియా నుండి ఒక ఉదాహరణ గలదు. అక్కడి ఒక మహిళ సూఫియా గారు ఇలా తెల్పినారు. వీరు 2014లో బైఅత్ చేసి క్రైస్తవం నుండి జమాఅత్‌లో చేరారు. బైఅత్ చేసిన తరువాత నా క్రైస్తవ కుటుంబం నుండి నాకు వ్యతిరేకత ఎదురైనది. నన్ను దూషించారు. నన్ను కించపర్చారు. కుటుంబ సభ్యులు నన్ను వారిలో ఒకరినని భావించేవారు కాదు. కాని జమాఅత్ నుండి నాకు ప్రేమానురాగాలు లభించినవి. నా వివాహం కూడ ఒక అహ్మదీతో జరిగింది. కొన్ని రోజుల తరువాత నా భర్త వాహనం ఒక దుర్ఘటనకు గురైనది. ఎడమ చేయి, ఎడమ కాలు ఎముకలు విరిగిపోయాయి. ఆ సమయంలో నేను నాలుగు మాసాల గర్భిణిని. ఆ సమయంలో తహ్రీకే జదీద్ నూతన సంవత్సరము ప్రకటణ జరిగింది. నేను నా భర్తను ఎంత చందా వ్రాయించాలని అడుగగా, వారు ఎంతో నమ్మకముతో 5 లక్షల ఇండోనేషన్ రూపాయలను చందాగా వ్రాయించమని తెల్పినారు. ఎందుకనగా రాబోవు సంవత్సరము నాకు ఉధ్యోగం లభిస్తుంది. ఇండోనేషన్ రూపాయాలకు చాలా తక్కువ విలువ గలదు. కాని అక్కడ ఉన్నవారికి అవే చాలా విలువ గలవి. ఆ మహిళ మరల ఇట్లనిరి. ప్రస్తుతం వీరు కర్రలతోనే నడుస్తున్నారు. వీరికి ఉధ్యోగం ఎలా దొరుకుతుందని నాకు చాలా ఆశ్చర్యం వేసింది. మొత్తానికి వారి సలహా మేరకు నేను వాగ్దానాలు వ్రాయించాను. సమయం వేగంగా పరుగెత్త సాగింది. సంవత్సరము కూడ పూర్తికానున్న విషయం అర్థం కాలేదు. నా భర్త నిరుధ్యోగస్తుడు. చందా ఎక్కడి నుండి చెల్లించును అని నేను ఆందోళన చెందసాగాను. ఆ ఆందోళనలోనే నేను అల్లాహ్‌తాలాతో దుఆ చేశాను. అల్లాహ్ తాలా తన శక్తిని చూపించాడు. ఒక ప్రైవేట్ కంపెనిలోని మంచి ఉధ్యోగం లభించింది. మేము వాగ్దానాల మేరకు పూర్తి వంద శాతం చందా చెల్లించాము.

ఇండోనేషియా నుండి వార్ది అనే ఒక మహిళ ఇట్లు వ్రాసిరి. గత రమజాన్‌లో మా కుటుంబము ఒక కష్టములో వుండెను. నా మామయ్య అనారోగ్యానికి గురవగా వారిని ఆసుపత్రిలో చేర్పితిమి. ఒక నెల రోజల వరకు వారు ఆసుపత్రిలో చికిత్స పొందిరి. ఇంతలోనే వారి ఆరోగ్యము మరింత క్షీణించగా వారిని ఐ.సి.యూ.లో చేర్చబడెను. జీవితం మీద ఆశలు వదులుకుంటిమి. అప్పుడు వారికి తహ్రీకె జదీద్ శుభముల గురించి గల నా ఖుత్బా గుర్తుకొచ్చెను. కనుక కుటుంబ సభ్యులందరు కలిసి మనమందరము ఈ రమజాన్‌లోనే తహ్రీకె జదీద్ చందా మొత్తం చెల్లించాలని నిర్ణయించుకొని, వంద శాతం చెల్లించిరి. అనంతరం నాకు కూడ వారు దుఆ కొరకు వ్రాసిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము, దుఆల ఫలితంగా, త్యాగముల కారణంగా నా మామయ్య గారి ఆరోగ్యము కుదుటపడెను. కొన్ని రోజుల తర్వాత వైద్యుడు వారిని ఇంటికి తీసుకెళుటకు కూడ అనెమతించెను. వారు ఇంటికి చేరుకోగా ఇంత ప్రమాదకరమైన వ్యాధి వలన మరణమునకు చేరువైన వ్యక్తి ఇంత త్వరగా ఆరోగ్యము పొంది ఇంటికి కూడ వచ్చినాడు, ఇదెలా సాధ్యమని పొరుగింటి వారు ఆశ్చర్యానికి లోనైరి.

యూకే నుండి సెంట్రల్ భర్‌మోంగో జమాఅత్ సదర్ ఇలా వ్రాసిరి. మేము తహ్రీకే జదీద్ టార్గేట్ నుండి 15 వందల పౌండ్లు వెనుకబడి ఉన్నాము. ముగింపు సమయం, సంవత్సరము ముగింపుకు కేవలం కొన్ని గంటలే గలవు. వివిధ వ్యక్తులను మరల సంప్రదించగా వారిలో ఒకరు గతంలో 24వందల ఫౌండ్లు చెల్లించను మరల 15వందల ఫౌండ్లను చెల్లించెదననితెలిపెను. ఆ సమయంలో ఈ మిత్రులు దేశం నుండి బయట ఉన్నారు. వారు అంతర్జాలం ద్వారనే చెల్లింపులు చేశారు. మరల ఇట్లనిరి. ఏ రోజు ఆ మిత్రుడు 15 వందల ఫౌండ్లను చందాగా చెల్లించెనో ఆదే రోజు పన్నుల శాఖ వారికి 6వేల ఫౌండ్లను తిరిగి ఇచ్చివేసింది. అల్లాహ్ తాలా వెంటనే వారికి నాలుగు రెట్లు పెంచి ఇవ్వడం జరిగింది.

పేదల త్యాగాలు ఎలా ఉంటాయి. అల్లాహ్ తాలా ఆశ్చర్యకర వ్యవహారము ఎలా ఉంటుంది. ఈ విషయాన్ని బ్రోండికి చెందిన ముఅల్లమ్ గారు ఇట్లు వ్రాసిరి. గత సంవత్సరము మేము ఒక నూతన జమాఅత్ అయినా గహంగాను పర్యటించుటకు వెళ్ళాము. అక్కడ ఆ నూతన అహ్మదీయ మిత్రుడైన మసూద్ గారికి చందాల ప్రాముఖ్యతలను గూర్చి వివరించాము. అందుకు మసూద్ గారు ప్రస్తుతం నా వద్ద ఏ మాత్రం డబ్బు లేదు. కాని మా ఇంట్లో ఒక ఫలములనిచ్చు వృక్షము గలదు. నేను దాని ఫలములను విక్రయించి చందా చెల్లించెదనని తెలుపెను. పూర్వకాలంలో కనువిందు చేసిన ఆ తాగ్యాలు నేడు కూడ మనకు కనిపిస్తున్నాయి. ఆ తరువాత ఒకటి రెండు రోజులలోనే ఆ వృక్ష ఫలములను ఒకవెయ్యి బ్రోండి ప్రాంక్‌లకు విక్రయించి ఆ పూర్తి డబ్బును చందాగా చెల్లించెను. ఫలితముగా అధికముగా శుభములు లభించాయి. ప్రస్తుతం నేడు ఆ వృక్షమునకు అధికముగా ఫలముల వచ్చెను. అవి 40 నుండి 50 వేల బ్రోండి ఫ్రాంక్‌లకు విక్రయించబడినవి.

కొంగో బ్రాజీల్ నుండి ఒక ముఅల్లిమ్ గారిట్లు వ్రాసిరి. ఒక మిత్రులు మావీలి గారి కుమారుడు చాలా రోజుల నుండి అనారోగ్యముతో






బాధపడుచుండెను. వారిని చందా అడుగుటకు వెళ్లగా వారు చందా చెల్లించుచు ఈ చందా శుభముతో నా కుమారునికి ఆరోగ్యము ప్రసాదించమని దుఆ చేసిరి. ఈ మిత్రులు చెప్పిన ప్రకారము కొన్ని రోజుల తర్వాతనే నా కుమారుని ఆరోగ్యము మెరుగయ్యెను. మన అల్లాహ్ తఆలా ఎలా దుఆలను ఆమోదిస్తాడని, మన అల్ప త్యాగములను కూడ ఎలా స్వీకరిస్తాడని నేను ఎంతో ఆశ్చర్యానికి లోనైతిని.

కెనడా తహ్రీకె జదీద్ కార్యదర్శిని ఇట్లు వ్రాసిరి. వారి సోదరి ఇట్లు తెలిపెను. వారి భర్త తహ్రీకె జదీద్‌లో ఒక వెయ్యి డాలర్ల చందా వ్రాయించిరి. కాని చాలా కాలము నుండి నిరుద్యోగిగా వున్నందున చందా చెల్లించే అవకాశము లేకుండెను. సంవత్సరం ముగియుటకు ఒక వారము మాత్రమే మిగిలివుండెను. ఆర్థిక కార్యదర్శి చందా వసూలు చేయుటకు వారింటికి వచ్చినప్పుడు వారి భర్త లోపలికి వచ్చి చందా ఇచ్చుటకు నా వద్ద ఏమియును లేదు, ఇప్పుడు చేసేదేమిటని భార్యతో అడిగిరి. ఒట్టి చేతులతో పంపడం మంచిది కాదని భార్య తాను దాచుకున్న వెయ్యి డాలర్లు చందాలో చెల్లించెను. చందా శుభముతో అదే వారములో వారి భర్తకు నెలకు ఏడు వేల డాలర్ల ఉద్యోగం లభించినది.

అయివరీకోస్ట్‌నుండి ముభల్లిఘ్‌గారు ఇలా వ్రాసిరి. సాన్ పైడ్రో లో ఒక 14 సంవత్సరాల బాలుడు గలడు. ఆ బాలుని తండ్రి ఇలా తెలిపెను. ఆదివారం రోజున నేను నా కుమారునికి ఇంటిపని చెప్పాను. అందుకు ఆ బాలుడు నేను అత్ఫాలుల్ అహ్మదియ్య కమిటీలో సెక్రటరి మాల్‌గా ఉన్నాను. కావున నేను చందా వసూలు చేస్తున్నానని, కాని ఇప్పటి వరకు నేనే స్వయముగా చందా చెల్లించలేకపోయానని సమాధానం ఇచ్చాడు. కావున ఈ రోజు నేను ఎవరి పొలంలోనైన పనికి వెళ్ళుతాను. ఏదో ఒక పని చేసుకొని వచ్చిన డబ్బును చందా చెల్లించాలి. అది విన్న తరువాత వారి తండ్రి ఆ చందాను నేను ఇస్తానని నచ్చజెప్పాడు. అందుకు ఆ బాలుడు పిల్లలు తమ జేబు ఖర్చుల నుండి చందా చెల్లించాలని మురబ్బిగారు చెప్పారు. కాని ఈ సంవత్సరము నేను జేబు ఖర్చుల నుండి చందా చెల్లించలేను, కావున నేను పనికి వెళ్ళి వచ్చిన డబ్బును చందాగా చెల్లించాలని నిశ్చయించుకున్నాను. కావున ఆ విధముగానే ఆ బాలుడు పని చేసి వచ్చిన డబ్బు చందాలో ఇచ్చారు. పిల్లలు కూడ ఇలా ఆలోచిస్తున్నారు. దూర ప్రాంతాలలో ఉండేవారు, నూతనముగా అహ్మదియ్యత్‌ను స్వీకరించేవాళ్ళలో అల్లాహ్ తాలా ఈ గుణాలను కల్పిస్తున్నాడు.

జర్మని సెక్రటరి తహ్రీకే జదీద్ ఇట్లనిరి. కీల్ జమాఅత్‌కు చెందిన ఒక మహిళ ఇట్లు తెల్పిరి. నా తల్లి పాకిస్తాన్‌లో కల్సాబట్టీయాఁ పాఠశాలలో ఉపధ్యాయురాలిగా పని చేస్తుంది. చాలా వరకు ధన త్యాగము చేస్తుంది. పండుగ వచ్చినచో పిల్లలందరికి క్రొత్త బట్టలు కుట్టించాలని చూస్తుంటారు. కాని నా తల్లి రమజాన్ మాసంలోనే చందాలన్ని పూర్తిగా చెల్లించి దుఆల పట్టికలో పాల్గొనుటకు ప్రయత్నించేది. అధిక సమయాల్లో ఆమే అప్పు తీసుకవచ్చి చందాలు చెల్లించేవారు. ఆ తరువాత ఆ అప్పులను తీర్చుకునేవారు. స్పేయిన్‌లో మస్జిద్ బషారాత్ నిర్మాణం కొరకు ప్రకటణ చేసినప్పుడు తన వద్ద ఉన్నటువంటి చెవుల కమ్మలను చందాగా చెల్లించింది. ఫలితముగా మా తల్లి గారు వారి అత్తమామలతో అనేక మాటలను వినవలసి వచ్చేది. ఈ మహిళ ఇట్లు తెల్పినది. ఆ సమయంలో నేను చాలా చిన్న దానిని. ఇలా తమను తాము కష్టాలలో వేసుకొని చందాలు ఇవ్వడం సమంజసం కాదని భావించేదానిని. ఈ ఆలోచనే నా మనస్సులో బలంగా నాటుకపోయింది. గత సంవత్సరము తహ్రీకే జదీద్ ను గూర్చి ప్రకటణ చేయడం జరిగింది. అప్పుడు నేను నా తల్లి వలే మారకూడదని నిశ్చయించుకున్నాను. ఇలా ప్రకటణలు విన్న తరువాత సర్వంను ధారపోయకూడదు. అందుకోసమే నేను నా తెలివి తేటలను ప్రదర్శిస్తూ కేవలం 30 ననుండి 35 యూరోలనే చందాగా చెల్లించుటకు వాగ్దానము చేశాను. మరల ఇట్లనిరి. కాని కొంత కాలానికి అనుకోకుండా నా మెడలో రెండు గడ్డలు వచ్చాయి. నాకు భయం పట్టుకుంది. డాక్టర్ ఆపరేషన్ చేయాలని సూచించాడు. ఆ సమయంలో నాకు నా ఆభరణాలు అందానివ్వలేదు. నా దుస్తువులు అందానివ్వలేదు. ఒకరోజు నేను మహిళలకు ధన త్యాగముపు ప్రాధాన్యతను గూర్చి చేసిన ఉపన్యాసమును విన్నారు. మరల ఇట్లనిరి. నేను ఖలీఫాగారి ప్రసంగమును విన్న తరువాత నా ఆభరణాలన్నింటిని తహ్రీకే జదీద్ చందాలో ఇవ్వాలని నాలో ఆలోచన కల్గింది. వెంటనే నేను వాటిని విక్రయించి ఆ డబ్బును చందాగా చెల్లించాను. ఆ తరువాత నేను డాక్టర్ వద్దకు ఆపరేషన్ కోసం వెళ్ళగా మరల పరీక్షించి ఈ గడ్డలు నష్టాన్ని కల్గించేవి కావని తెల్పినారు. ఆ విధముగా అల్లాహ్ తాలా నాకు భయం నుండి విముక్తిని కల్గించాడు. ఆ తరువాత దేవుడు నా పొగరుకు శిక్షగా ఇలా చేశాడని అర్థం చేసుకున్నాను. ఆనాటి నుండి నా మనస్సులో ఇలాంటి అపనమ్మకాలను తొలింగిచాను. నా భర్త ఒక హొటల్ పని చేయడం వలన చందా చెల్లించు విషయంలో అవరోధం ఉండేది. నా భర్తకు మంచి ఉద్యోగము ఇప్పించినచో 500 యూరోలను చందా తహ్రీకే జదీద్‌లో చెల్లించెదనని దుఆ చేశాను. ఫలితముగా అల్లాహ్ తాలా నా భర్తకు మహాత్యము ద్వారా ఒక మంచి ఉద్యోగము దొరికింది. ఇప్పుడు భార్యభర్తల మిద్దరం క్రమం తప్పకుండా చందా చెల్లిస్తున్నాము.

అదే విధముగా లాహోర్‌కు చెందిన సెక్రటరి తహ్రీకే జదీద్ లజ్నా ఇలా వ్రాసిరి. వాప్డా టౌన్ లోని ఒక మహిళ ఒకటిన్నర సంవత్సరముల నుండి శ్వాసకోశ సంబంధిత సమస్యలకు గురైనది. మర్కజీ ప్రతినిధులు తహ్రీకే జదద్ చందాను గూర్చి పర్యటించినప్పుడు వారు మరో 50వేల రూపాలయలను చందాగా వ్రాయించారు. అల్లాహ్ తాలా వారిని అనుగ్రహించాడు. చికిత్స చేయించుకున్నను స్వస్థత కలుగని ఆ జబ్బు ఒక్కసారిగా కనుమరుగైనది. ఇప్పుడు సంవత్సరము చివరిలో వారు పూర్తి ఆరోగ్యముగా ఉన్నారు.

మరల గాంబియా అమీర్ సాబ్ ఇలా వ్రాసిరి. ఈస్ట్ డిస్ట్రిక్ట్‌కు చెందిన జర్రా గ్రామమునకు చెందిన ఒక మిత్రుడు క్రమం తప్పకుండా తహ్రీకే జదీద్ చందా చెల్లించేవాడు. కొన్ని రోజుల క్రిందటే వారి గ్రామములో పశువులకు ఏదో వ్యాధి సోకింది. ఫలితముగా గ్రామములో ఉన్న జంతువులు మృతి చెందసాగాయి. సుమారుగా గ్రామస్థులందరు తమ తమ జంతువులను కోల్పోయారు. కాని సాంబా గారి ఏ పశువు కూడ మఋుతి చెందలేదు. నీ ఏ జంతువుకు కూడ మరణించలేదు, ఎందుకని? గ్రామస్థులందరు వారిని అడిగిరి. అందుకు వారిట్లు తెల్పిరి. నేను ప్రతి సంవత్సరము నా పశువులలోని ఒక పశువును విక్రకయించి ఆ డబ్బును నేను చందాలో చెల్లిస్తుంటాను. ఆ శుభము వలనే అల్లాహ్ తాలా నా జంతువులను కాపాడినాడు. అది విన్న ఇతర అహ్మదీ మిత్రులలో ఏడుగురు కూడ చందా తహ్రీకే జదీద్‌ను చెల్లించారు. ఫలితముగా వారి పశువులు కోలుకోవడం వారు గ్రహించారు. అప్పటికే పశువుల డాక్టర్ వీరి ఉ పశువు కూడ బ్రతుకదని తెల్పినాడు. కొన్ని రోజులు గడిచిన తరువాత పశువుల డాక్టర్ మళ్ళి పర్యవేక్షణకు వచ్చారు. మీరు ఏ వైద్యం చేయించారు? ఈ పశువులు ఎలా కుదుటపడ్డాయని ఆశ్చర్యపోయిరి. అందుకు ఆ గ్రామములో ఒక వృద్ధురాలు రసీద్ తీసుకవచ్చి మేము ఇలాంటి

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

**దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)**

| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

**దుఆ ఆశించువారు: మహ్మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహ్‌బూబ్ నగర్ (తెలంగాణ)**

వైద్యం చేయుంచు కున్నామని తెలిపారు. ఆ సమాధానం విన్న డాక్టర్ గారు ఆశ్చర్యపోతూ నేను కూడ జమాఅత్ అహ్మదియ్యను గూర్చి ఆధ్యాయణం చేస్తానని తెల్పినాడు. అప్పుడు వారికి జమాఅత్ లెటరేచర్‌ను అందించారు.

ఇలా సుదూర ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజల విశ్వాసం, నమ్మకం ఏవిధముగా అభివృద్ధి చెందుతుందో చూడండి. వారిలో ఉన్నటువంటి ఈ విశ్వాసం, దేవునిపై, అతని వాగ్దానలపై గల నమ్మకం ఇతరులను ఇస్లాంగూర్చి ఆలోచించునట్లు చేస్తుంది. అల్లాహ్ తాలా వారి విశ్వాసాన్ని, నమ్మకాలను పెంచును గాకా! ఎల్లప్పుడు వారిని తన కరుణా నీడలో పెంచుకొనుగాకా!.

అల్లాహ్ తఆలా శుభములతో కూడిన ఈ సంఘటనలను ప్రస్తావించిన తర్వాత ఇప్పుడు నేను తహ్‌రీకె జదీద్ నూతన సంవత్సరమును ప్రకటించుచు గత సంవత్సర కొన్ని వివరములను తెలుపుతాను.

ఈ సంవత్సరం నవంబర్ 1వ తేదీ నుండి 85వ సంవత్సరం ప్రారంభమగుచున్నది. అందిన నివేదికల ప్రకారము గత సంవత్సరం 12.79 మిలియన్ పౌండ్ల కంటే అధికంగా వినమ్రులు త్యాగము చేయుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించెను. అనగా ఒక కోటి 27 లక్షల 93 వేల పౌండ్లు. ఇది గత సంవత్సరం కంటే 2 లక్షల 12 వేల పౌండ్లు అధికం. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు అగమ్యగోచరంగా మారి అనేక దేశాల కరెన్సీ విలువ తగ్గినను అల్లాహ్ తఆలా ఎంతగానో అనుగ్రహించెను.

మొత్తం వసూలీని చూచినచో పాకిస్తాన్ మొదటి స్థానంలోనే వున్నది. అనంతరం జర్మని మొదటి, ఇంగ్లాండ్ రెండవ, అమెరికా మూడవ, కెనడా నాలుగవ, భారత్ ఐదవ, ఆస్ట్రేలియా 6వ, మిడిల్ ఈస్ట్‌లోని ఒక దేశము ఏడవ, ఇండోనేషియా ఎనిమిదవ, ఘానా తొమ్మిదవ, మిడిల్ ఈస్ట్‌లోని మరొక దేశము పదవ స్థానమును కైవసం చేసకొనెను.

వ్యక్తుల పరంగా చూసినచో స్విర్జర్‌లాండ్ ప్రథమ స్థానములో, అమెరికా రెండవ స్థానములో, యూకే, ఆస్ట్రేలియా, సింగాపూర్, స్వీడన్, బెల్జియం, జర్మని, కెనడా, ఫిన్‌లాండ్.

ఆఫ్రికాలో ఖండములో మొత్తం వసూలీని చూసినచో ఘానా మొదటి స్థానములో, నైజీరియా, గ్యాంబియా, తంజానియాలు గలవు.

పాల్గొనువారి దృష్ట్య కూడ ప్రత్యేక శ్రద్ధ చూపించడం జరుగుతుంది. ఈ సంవత్సరము 17 లక్షల 17 వేల సభ్యులు పాల్గొన్నారు. 1లక్ష 17వేల మంది నూతనముగా పాల్గొన్నారు. ఆఫ్రికా దేశాలలో ఉన్నత స్థానములో ఉన్న దేశాలు నైజీరియా, గ్యాంబీయా, బెనేన్, బూకీనా ఫాసూ, ఘూనా, నైజీరియా, కేమ్రూన్, కోంగో కొన్‌షాసా,లైబీరియా, మారిషేస్‌ఆయివరి కోస్ట్ చెప్పుకోదగినవి. పెద్ద జమాఅత్‌ల దృష్ట్యా ఇండోనేషియా, జర్మని, ఇండియా, పాకిస్తాన్, కెడా, మరియు అమెరికా, నార్వే, మలేషియాలు గలవు.

అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రథమ కార్యాలయ ఖాతాలు అయిన 5927 మొత్తం కొనసాగుచున్నవి.

ఆర్థిక త్యాగములో పాకిస్తాన్ పరంగా చూసినచో పెద్ద పెద్ద జిల్లాలో లాహోర్ మొదటి స్థానములో, రబ్వా రెండవ స్థానములో కరాచి మూడవ స్థానములో గలవు. రబ్వాను జిల్లాల పట్టికలో పేర్కొనడం జరుగుతుంది, కాని అది జల్లాకాదు. అది కేవలం ఒక పట్టణం మాత్రమే. అధిక త్యాగము చేయు జిల్లాల పరంగా చూసినచో సయాల్కోట్ , సర్గోదా, గుజ్రాత్, గౌజ్రాన్ వాలా, ఉమర్‌కోట్, హైద్రాబాద్, నారోవాల్, మీర్ పూర్, టోబా టేక్ సింఘ్ మరియు మీర్‌పూర్ స్వతంత్ర కశ్మీర్లు గలవు.

వసూల్ ప్రకారముగా చూసినచో ఇస్లామాబాద్, డిఫేన్స్ లాహోర్, టౌన్ షిప్ లాహోర్, అజీజా బాద్ కరాచి, పేషావర్, గుల్షన్ ఎక్బాల్ కరాచీ, కరీంనగర్ ఫైసాలాబాద్, కోయిటా నౌబాషా, బహల్‌పూర్ ఒకడా.

జర్మని ప్రకారములో చూసినచో నోయిస్, రోడర్ మార్క్, పన్నే బర్గ్, మహ్ది ఆబాద్, కేయిల్, ఫ్లోర్‌జ్ హాయిమ్, కోబ్లేజ్, వైన్ గార్టన్, కోలోన్, లింబ్‌రుఘ్, స్థానకముగా చూసినచో హెంబర్గ్, ఫ్రాంక్‌ఫాట్, మోర్ ఫ్లేడన్, గ్రాస్ గ్రేవ్, డిస్టేన్ బాగ్, డామ్‌స్టాండ్‌లు గలవు.

ఇంగ్లాండ్‌లోని మొదటి ఐదు ప్రాంతాలు ఈ విధముగా గలవు. లండన్ బి, లండన్ ఏ, మిడ్‌లాండ్, నార్త్ ఇస్ట్, సౌత్ మొ॥నవి. వసూలీ దృష్ట్యా చూసినచో మొదటి 10 జమాఅతులు ఈ విధముగా గలవు. ఫజల్ మస్జిద్, వెస్ట్రన్ పార్క్, బ్రిమింగం సౌత్, న్యూ మాలడెన్, బ్రాడ్‌ఫోర్డ్ నార్త్, ఇస్లామాబాద్, బ్రిమింగం వెస్ట్, గ్లాస్కో, జిలింగమ్, సిక్నొత్రోప్, 5 చిన్న జమాఅత్‌లు. స్పేయిన్ వెల్లి, స్వాన్‌సిఅ, నార్త్ వెల్జ్, సౌత్ పీల్డ్స్, ఎడన్ బర్గ్. చెల్లింపుల దృష్ట్యా 5 ప్రాంతాలు ఈ విధముగా గలవు. సౌత్ వెస్ట్, మిడ్‌ల్యాండ్స్, ఇస్లామాబాద్, నార్త్ ఈస్ట్, స్కాట్‌లాండ్.

వసూలీ దృష్ట్యా అమెరికా జమాఅత్‌లు ఈ విధముగా గలవు. ఓష్‌కోష్, సిల్కాన్ వెల్లి, సియాటెల్, డెట్రాయిట్, సిల్వర్ స్పింగ్, యార్క్, సెంట్రల్ వర్జీనియా, జార్జియా, అట్లాంటా, లాస్ ఎంజీల్ ఈస్ట్, సెంట్రల్ జర్సీ, లారెల్.

వసూలీ దృష్ట్యా కెనాడాకు చెందిన మొదటి 10 జమాఅత్‌లు ఈ విధముగా గలవు. బ్రెమ్ప్టన్, వాన్, పీస్ విలేజ్, కెలిగిరి, వెంకోవర్, వెస్ట్రన్, మిసస్ సాగా లు గలవు. వసూలీ దృష్ట్యా 5 ప్రముఖ జమాఅత్‌లు ఈ విధముగా గలవు. ఎడ్మింటన్ వెస్ట్, డర్‌హం, హంలిటన్ సౌత్, బ్రాడ్‌ఫోర్డ్, సిస్కాటోన్ నార్త్ లు గలవు.

త్యాగము పరంగా భారత్‌లోని పది పెద్ద జమాఅతులు ఇట్లు గలవు. (1) ఖాదియాన్, పంజాబ్ (2) హైద్రాబాద్, తెలంగాణ (3) పత్తపిరియం, కేరళ (4) చెన్నై, తమిళనాడు (5) కాలికట్, కేరళ (6) బెంగంళూరు, కర్ణాటక (7) కోల్కత, బంగాల్ (8) పైంగాడి, కేరళ (9) కన్నూర్ టౌన్, కేరళ (10) యాద్గీర్, కర్ణాటక

భారత దేశములోని రాష్ట్రాల వారీగా త్యాగములో ప్రథమ (1) స్థానంలో కేరళ (2) కర్ణాటక (3) తమిళనాడు (4) తెలంగాణ (5) జమ్మూ కశ్మీర్ (6) ఒడిశా (7) పంజాబ్ (8) బంగాల్ (9) ఢిల్లీ (10) మహారాష్ట్ర.

త్యాగము పరంగా ఆస్ట్రేలియా మొదటి 10 జమాఅత్‌లు ఈ విధముగా గలవు. కాసల్ హిల్, మెల్‌బర్న్ బెర్‌విక్, ఆక్ట్ కెంబ్రా, పెన్రిత్, మెల్‌బర్న్ లాంగ్‌వారన్, మార్జన్ పార్క్, ఎడ్‌లేడ్ సౌత్, బ్రిస్‌బేయిన్ లోగాన్, బ్రిస్‌బేయిన్, ప్లామ్ప్టన్ లు గలవు. వ్యక్తుల పరంగా చూసినచో తస్మానియా, ఆక్ట్ కేంబ్రా, కాసల్ హిల్, డ్రావన్, మార్జడన్ పార్క్, మెల్‌బర్న్ బ్రివిక్, సిడ్నీ సిటి, పర్త్, కాంబెల్ టౌన్, పర్రమట్టా.

ఈ ధన త్యాగములు చేయువారందరి ధనము, కుటుంబములో అల్లాహ్ తఆలా అనంత శుభములు ప్రసాదించుగాక! (ఆమీన్).

## ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు
**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

(12వ పేజి తరువాత )

ఆమె ఒక 25 సం॥ల యువకుని సత్కార్యము, ధర్మబద్ధత, నీతి, నిజాయితి చర్చ విని మాత్రమే కాక తమ వ్యాపార సరుకులను అతని వెంట పంపి అతని నిజాయితిని పరీక్షించిన తరువాత ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నికాహ్ కొరకు సందేశము పంపిరి. వివాహము అయిన తరువాత వారి మధ్యేమార్గ, నిష్కల్మషముతో నిండిన జీవితము, వారి గొప్ప సద్గుణములతో లబ్ధి పొంది అల్లాహ్ తఆలా తరపున మొదటి సువార్తవాణి అందగానే సహృదయముతో వారిని విశ్వసించిరి. వారికి ఈ ప్రవక్తృత్వ సందేశము అందగానే వారి ఆందోళనను దూరము చేయుచు ఇట్లు ప్రోత్సహించిరి. ఓ నా యజమాని! మీరెందుకు ఆందోళన చెందుచున్నారు. మీరెన్నడు విఫలము కారు. అల్లాహ్ ప్రమాణముగా నేను సాక్ష్యమిచ్చుచున్నాను.

كَلَّا وَاللّٰهِ لَا يُخْزِيكَ اللّٰهُ أَبَدًا إِنَّكَ لَتَصِلُ الرَّحِمَ وَتَقْرِي الضَّيْفَ وَتَحْمِلُ الْكَلَّ وَتَصْدُقُ الْحَدِيثَ وَتَكْسِبُ الْمَعْدُومَ وَتُعِينُ عَلَى نَوَائِبِ الْحَقِّ

అనగా అల్లాహ్ తఆలా మిమ్మలను ఎన్నడు విఫలము చేయడు, మీరు బంధువులకు మర్యాదలు చేస్తారు, బలహీనుల భారమును మోస్తారు, ప్రపంచములో కనుమరుగైన ప్రవర్తనలు మీలో గలవు, ఆతిథ్యమిచ్చుటలో ఎవరు మీకు సాటి లేరు. ప్రజల నిజమైన బాధలలో వారికి సహాయము చేస్తారు.

హజ్రత్ ఖదీజా (రజి.) త్యాగము, విశ్వసనీయతను ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జీవితములో సదా గౌరవముతో చూసినారు. మరణము తరువాత కూడ సదా ఆప్యాయత, ప్రేమపూర్వక భావాలతో గుర్తుంచుకున్నారు. గృహములో ఎప్పుడైనా జంతువును బలిదానమిచ్చినచో దాని మాంసము హజ్రత్ ఖదీజా (రజి.) స్నేహితురాళ్లకు కూడ పంపాలని ఆదేశించేవారు.

¤ వారి మరో పవిత్ర భార్య గురించి ప్రస్తావింతును. హజ్రత్ సఫ్యా బిన్తె హుయ్యి యూదుల జాతులైన బనూ నజీర్, బనూ ఖురైజకు చెందిన రాజకుమారి. ఖైబర్ యుద్ధములో వారి తండ్రి, సోదరుడు, భర్తతో పాటు ఇంకా అనేక బంధువులు హతమైరి. అతి దుఃఖకర స్థితిలో బందీ అయి సఫ్యా వచ్చిరి. ఈ రాజకుమారి మీకు తప్ప మరొకరికి భావ్యకారని అనుచరులు ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అనిరి. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని సత్కరించి, మీరు మీ ధర్మమును పాటించ దలచినచో పాటించవచ్చునని అనిరి. కాని అల్లాహ్, అతని ప్రవక్తను అనుసరించినచో మీకు మేలు జరుగునని అనిరి. నేను మిమ్మలను సత్యులుగా భావించుచున్నాని సఫ్యా అనిరి. నిస్సందేహముగా నేను సత్యుడనే కాని నిర్ణయించుకునే అధికారము మీకు గలదని వారనిరి. అల్లాహ్, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, ఇస్లాంను సఫ్యా స్వీకరించిరి. అందుకు ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి స్వాతంత్ర్యము ప్రసాదించిరి. దీని తరువాత కోరినచో సఫ్యా తమ కుటుంబ సభ్యుల వైపు పోవచ్చును లేదా తమ నికాహ్‌లో రావచ్చునని వారు ఆమెపై నిర్ణయము వదిలిపెట్టిరి. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నికాహ్‌లో రావడానికే హజ్రత్ సఫ్యా ఇష్టపడిరి. ఇలా వారి ఇష్టపూర్వకముగా వారితో నికాహ్ జరిగినది. వారి స్వాతంత్ర్యమునే వారికి మెహర్ హక్కుగా నిర్ణయించిరి.

హజ్రత్ సఫ్యా రజి. ఇట్లు తెలిపిరి. నేను బంధీగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరైనప్పుడు వారి కంటే ఎక్కువ అయిష్టమైన వ్యక్తి మరొకరు లేకుండిరి. కాని ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికిట్లు తెలిపిరి. మీ జాతి ముస్లిములతో ఈ రకంగా వ్యవహరించెను. నీ తండ్రి నాకు వ్యతిరేకంగా అరబ్ మొత్తమును సమకూర్చి తీసుకొచ్చెను. మాపై మొదటగా దాడి కూడ అతడే చేసెను. కావున విధి లేక మీ జాతితో యుద్ధము చేయవలసి వచ్చెను. ఈ వాస్తవాలను విని, ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం న్యాయము, నిజాయితి, అనంతరం వారితో చేయబడిన సత్యవవహారము, ఉపకారము వలన వారెంతగా ప్రభావితమైనారనగా వారిట్లు తెలిపిరి. “నేను వారి వద్ద నుండి నిలబడినప్పడు వారి కంటే ఎక్కువ ప్రియమైన వ్యక్తి మరొకరు లేకుండెను.” (అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వబారిక్ వసల్లిమ్.) اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّبَارِكْ وَسَلِّمْ.

గౌ॥ శ్రోతలారా! మదీనా కాలములో ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వయసు 50 సం॥లు దాటెను. కాని శిక్షణ, జాతీయ అవసరాల కొరకు మాత్రమే వారు బహుభార్యలను వివాహామాడవలసి వచ్చెను. ఏక కాలంలో వారి సంరక్షణ, శిక్షణలో తొమ్మండుగురు భార్యలుండిరి. కాని ఎన్నడు వారి బాధ్యతల నుండి ఆందోళన చెందలేదు. ఎంతో మంచి ఏర్పాట్లతో, గొప్ప న్యాయముతో, నీతి, నిజాయితితో అందరి హక్కులు చెల్లించిరి. అందరిని ఒప్పించిరి. అస్ర్ నమాజ్ తరువాత తమ వంతు యున్న భార్య గదికి మగతా భార్యలందరిని పిలిపించుకునేవారు. ఒక్కో సారి స్వయముగా వారే అందరి భార్యల గదులకు వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకునేవారు.

ఈ పవిత్ర భార్యలందరి మధ్య సమానత్వము, న్యాయముగా వ్యవహరించినను వారిట్లు దుఆ చేసేవారు. మానవునిచే సాధ్యమైనంత వరకు నేను వీరితో న్యాయముగా వ్యవహరించిన విషయము నీకు తెలుసు. ఓ అల్లాహ్! హృదయముపై నాకు అధికారము లేదు. ఏదేని ప్రతిభ, సామర్థ్యము వలన నా హృదయము ఒకరి వైపు మ్రొగ్గినచో నన్ను క్షమించుము.

ఆరంభములో నేను అరబ్బుల మూర్ఖత్వము, క్రూరత్వము, హింసను ప్రస్తావించినాను. వారిలోని కొందరు వివేకులు ఇట్లు భావించిరి. శక్తివంతుడు బలహీనున్ని అణగదొక్కుట చాలా దౌర్జన్యము, తరచుగా జరిగే అంతర్యుద్ధములు, దోపిడీల వలన వందలాది గృహములు నాశనమైనవి, వేల కొద్ది పిల్లలు అనాథలైరి, ఇలా కొనసాగినచో దేశమంతా నాశనగును. కనుక ఈ క్రూరము, హింస నుండి మోక్షము పొందుటకు ఏకము కావలెను. కొందరు నాయకులు అనగా ఫజల్ బిన్ హారిస్, ఫజల్ బిన్ వదాఅ, ఫజల్ బిన్ ఫతాలా మొ॥ వారు కలిసి పరస్పరం ఒక ఒప్పందము చేసుకొనిరి. ఇందులో ఇట్లు ప్రతిజ్ఞ చేసి ప్రమాణము చేసిరి. అనగా పీడితునికి సహాయము చేయవలెను, హక్కు ఉల్లఘించబడిన వారి హక్కు ఇప్పించెదము. ఈ ప్రమాణము చేయువారిలో అధికుల పేరుతో ఫజల్ అని యున్నందున ఈ సమితి పేరు హిల్ఫుల్ ఫుజూల్ అని పెట్టబడెను. కాని ఈ ఒప్పందము కూడ నీటి బుడగగా మాత్రమే బుజువైనది. దీనిని ఆచరించు భాగ్యము ఎవరికి లభించలేదు. తుదకు హర్బె ఫుజ్జార్ మొ॥ అంతర్యుద్ధములలో చాలా మంది హతమైనప్పడు ఖురైషీయులలోని కొందరు పెద్దలు హిల్ఫుల్ ఫుజూల్‌ను మరల ప్రారంభించదలచిరి. అనంతరం ఖురైష్ నాయకుల ఒక సమావేశము జరిగినది. ఇందులో బనీ హాశిమ్, బనీ అసద్, బనీ జుహైరహ్, బనీ తమీమ్ మొ॥ వారు పాల్గొనిరి. ఈ నాయకులతో పాటు మన నాయకులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వ ఆలిహి వసల్లం కూడ పాల్గొనిరి. అప్పడు వారు నవయువకులుగా యుండిరి. కాని ఈ ఒప్పందమును పునఃప్రారంభించినను ఏ వ్యక్తి కూడ తమ మూర్ఖత్వ ఆచారములను వీడి పీడితునికి సహాయము చేయు అనుగ్రహము పొందలేదు. దుఃఖితుని హక్కు చెల్లించుటకు కృషి చేయలేదు. ఈ ఒప్పందమును ఆచరించు అనుగ్రహము

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హెూటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

| ఇమామ్ వాక్యములు | “ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును” (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)

ఎవరికైనా లభించనదంటే కేవలం మన నాయకులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వ ఆలిహి వలస్లం గారికే లభించినది.

ప్రవక్తృత్వ ప్రకటన తరువాత ఒక సంఘటన ఇట్లు జరిగినది. ఖురైష్ నాయకులు గుమికూడిన ఖానా కాబా వద్దకు ఒక గ్రామీణుడు వచ్చి, అబూజహల్ నా కొంత నగదును పెట్టుకొని తిరిగివ్వడం లేదు, కనుక మీరు నాకు సహాయము చేయండి అని అనెను. వారు బాధించు ఉద్ధేశముతో ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహము చిరునామా చెప్పి అతని వద్దకు వెళ్లినచో అతడు నీకు సహాయము చేయవచ్చునని అనిరి. సహాయము చేయు ఉద్ధేశముతో ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్లినచో నవూజుబిల్లాహ్ అబూజహల్ వారిని అవమానించును. వెళ్లనిచో ఫిల్ఫుల్ ఫుజూల్ ఒప్పంద పునఃప్రారంభములో మీరు కూడ యుండిరి. కనుక సహాయము చేయుటకు ఎందుకు వెళ్లలేదని అనగలమని దుష్టులు భావించిరి.

ఏది ఏమైనప్పటికి ఆ వ్యక్తి ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి తన గోడు వినిపించెను. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తక్షణమే అతని వెంట బయలుదేరి అబూజహల్ ఇంటికి చేరుకొనిరి. అబూజహల్ బయటికి రాగానే నీవు ఇతని రుణము ఎందుకు చెల్లించడం లేదని అనిరి. అతడు వెంటనే తిరిగి ఇంట్లోకి పోయి, నగదు తీసుకొచ్చి ఇచ్చి వేసెను. ఆ గ్రామీణుడు ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు కృతజ్ఞత తెలిపి తిరిగి వెళ్లిపోయెను.

ఖురైష్ నాయకులకు ఈ విషయం తెలియగానే వారు అబూజహల్‌ను తిట్టడం మొదలు పెట్టిరి. మమ్ములను ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకంగా ప్రోత్సహించుచుంటావు, కాని మేము వారిని నీ ఇంటికి పంపగానే నీవు అతనితో భయపడి నగదు చెల్లించితివి. అప్పుడు అబూజహల్ ఇట్లనెను. ఏమి జరిగినదో నేను మీకేమి చెప్పగలను. వారు నా ఇంటి గడపకు రాగానే ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుడి ఎడమ వైపు రుండు క్రూర ఒంటెలు నిలబడి యున్నట్లు చూసినాను. నేను కొంచమైనా దాటవేసినచో అవి నన్ను చీల్చి వేయుటకు సిద్ధముగా యుండెను. అందుకే అతని ఆదేశమును పాటించకుండా యుండడానికి నాకు మరో దారి లేకుండెను. ఇది పీడితుల సహాయకులు, నీతి, నిజాయితికి మారు రూపమైన హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణాత్మక ఉదాహరణ. ఇందుకు అల్లాహ్ తఆలా సహాయ, సహకారా గొప్ప మహిమ కూడ తోడయ్యెను. اَللّٰھُمَّ صَلِّ عَلٰی مُحَمَّدٍ وَّاٰلِ مُحَمَّدٍ

سبحان اللہ وبحمدہ سبحان اللہ العظیم

గౌ॥ శ్రోతలారా! మానవుడు సహజంగానే ఇతరుని బాధను చూసి దయ తలచును. ఒక నేరస్తునికి కూడ శిక్ష పడినచో బాధ పడును. ఏదో ఒక రకంగా అతన్ని శిక్ష నుండి తప్పించాలని ప్రయత్నించును. రహ్మతుల్లిల్ ఆలమీన్ హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గురించి దయామయుడు, పరోపకారి అని పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా సాక్ష్యమిచ్చెను. కాని ఏ జాతుల ప్రవర్తనలు దిగజారునో అవి వివిధ రకాల పాపములలో నిమగ్నమగును. వాటిలో పెద్దలు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడి తప్పించుకొను ఆచారము పెరిగిపోవును. కేవలం నిరుపేదలు, నిస్సహాయులు మాత్రమే శిక్షలు అనుభవింతురు. కాని హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం రహ్మతుల్లిల్ ఆలమీన్, దయామయుడు, పరోపకారి అయినను ఇస్లాం శాసన ఆదేశములను అమలు పరచుటలో చాలా స్వాభిమానము కలిగియుండిరి. నీతి, నిజాయితిని ఎన్నడు వీడేవారు కాదు. బుఖారి షరీఫ్‌లో హజ్రత్ ఆయిషా (రజి.) ఒక కథనము ఇట్లు తెలిపిరి.

బనూ మఖ్జూమ్ జాతికి చెందిన ఫాతిమా నామము గల ఒక మహిళ దొంగతనమునకు పాల్పడెను. ఈ మహిళ సమస్యలో కాస్త మెతక వైఖరి పాటించగలరని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద సిఫారసు చేయాలని భావించిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు చాలా ప్రియమైన ఉసామా బిన్ జైద్‌ను సిద్ధము చేసి పంపిరి. వారు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తో ఈ విషయమును ప్రస్తావించిరి. హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయమును గట్టిగా నివారించిరి. వారి ముఖము ఎర్రగా మారిపోయెను. వారిట్లనిరి. "తమలో ఒక ధనికుడు దొంగతనము చేసినచో వదిలి పెట్టి నిరుపేద దొంగతనము చేసినచో అతని చేతులు కోసివేసే అలవాటు ఇస్రాయీల్ సంతతిలో యుండెను. కాని నా పరిస్థితి ఏమనగా ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో అతని ప్రమాణముగా చెప్పచున్నాను. ముహమ్మద్ కుమార్తె ఫాతిమా కూడ దొంగతనము చేసినచో నేను ఆమె చేతులు కోసివేసేవాడిని."

⌑ బదర్ యుద్ధములో మక్కా అన్యారాధకులైన బంధీలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చిన్నాన హజ్రత్ అబ్బాస్ కూడ యుండిరి. బంధీల పర్యవేక్షణ హజ్రత్ ఉమర్ రజి. అప్పగించబడెను. వారు హజ్రత్ అబ్బాస్‌తో సహా ఖైదీలందరి తాళ్లను గట్టిగా బిగించిరి. వారు మస్జిద్ నబ్వీ ఆవరణలోనే బంధించబడిరి. కనుక అబ్బాస్ మూలుగుచుండిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చిన్నాన అబ్బాస్ మూలుగును విని కలత చెందగా వారి నిద్ర మటుమాయమయ్యెను. అన్సార్‌కు ఏదో ఒక విధముగా ఈ విషయము తెలిసినది. వారు హజ్రత్ అబ్బాస్ తాళ్లను వదులు చేసిరి. తద్వారా వారు మూలగడం మానేసిరి. వెంటనే అబ్బాస్ మూలుగు శబ్దం ఎందకు రావడం లేదని వారగిడిరి. అనుచరులు ఇట్లు వేడుకొనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ బాధను గమనించి వారి తాళ్లను వదులు చేసినాము. (రాబోవు సంచికలో)

**124వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది** వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము**

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉ పదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609
email: javidashu123@gmail.com

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 06 DEC 2018 Issue No. 49

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆ( హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర.

**“ నబీయోంక సర్దార్ ” పుస్తకము తెలుగు అనువాదంను అనుసరించి.**

## ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర
## (నీతి నిజాయితి రూపంలో)

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا كُونُوا قَوَّامِينَ لِلّٰهِ شُهَدَاءَ بِالْقِسْطِ وَلَا يَجْرِمَنَّكُمْ شَنَآنُ قَوْمٍ عَلَىٰ أَلَّا تَعْدِلُوا اعْدِلُوا هُوَ أَقْرَبُ لِلتَّقْوَىٰ

(అల్ మాయిదహ్:9) అనగా ఓ విశ్వాసులారా! అల్లాహ్ ఆశయము కొరకు ధృఢముగా నిలువుము. న్యాయము కొరకు సాక్షులై యుండుము. ఒక జాతి పట్ల మీకు యున్న శత్రుత్వము వలన దానికి మీరు అన్యాయము చేయకుందురు గాక! న్యాయము చేయుము. ఇది ధర్మమునకు అత్యంత సమీపము.

‘అదల్ ’ ప్రాథమిక అర్థమేమనగా ఇరువైపుల సమానత్వము. అతి అల్పము కాక మధ్యేమార్గమును అవలంభించుటయే ‘అదల్’ అనబడును.

పవిత్ర ఖుర్ఆన్‌లో న్యాయము. నిజాయితి కొరకు ‘ఖిస్త్’ అను పదము కూడ వచ్చినది. ఇప్పుడే పఠించిన అల్‌మాయిదహ్ అధ్యాములోని 9వ సూక్తిలో కూడ అదల్, ఖిస్త్ అను రెండు పదములు వాడబడినవి. ఈ రెండు ఒకే అర్థము కలిగియున్నవి. కాని వీటిలో స్వల్ప తేడా ఏమనగా ఇద్దరు వ్యక్తులతో సమానంగా వ్యవహరించినచో అదల్ అనబడును. కాని ఖిస్త్‌లో ఇతరునితో పోటీ యుండును. అనగా మరొకరి హక్కులను, అవసరాలను ఎలాంటి తగ్గుదల చేయకుండా పూర్తిగా చెల్లించుట.

ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ సమయమున అరబ్ దేశ స్థితి ఎట్లుండెననగా అక్కడ న్యాయము, నిజాయితి నామరూపాల్లేకుండా పోయెను. Might is rigth అనగా బలమున్న వానిదే సొమ్ము అను చట్టము కొనసాగుచుండెను. సమాజము పాచీన ఆచారములు, అలవాట్లలో పడియుండెను. జాతుల మధ్య యుద్ధము సర్వసాధారణమై యుండెను. సహచరులకు ఒక్క పిలుపు ఇస్తే చాలు సంవత్సరముల కొద్దీ ప్రతీకార హత్యల పరంపర కొనసాగేది. ప్రతిపక్ష ఒంటెను హతమార్చిన ప్రతీకారముతో మొదలైన బసూస్ యుద్ధము 40 సం॥ల వరకు పరస్పరం హత్యల పరంపర కొనసాగినది. స్త్రీ, పురుషులను బంధించి బానిసలుగా మార్చుకొను ఆచారము మామూలై పోయెను. స్త్రీలకైతే అనగా కూతురు పరంగా గాని, భార్య పరంగా గాని, తుదకు తల్లి పరంగా గాని ఎలాంటి వ్యక్తిత్వము లేకుండెను. ఇటువంటి సమాజములో అల్లాహ్ తఆలా తరపున మానవపరోపకారి హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిరి. పవిత్ర ఖుర్ఆన్ శాసనము అవతరించడం మొదలయ్యెను. క్రమ క్రమంగా జంతువులను మానవులు, మానవులను సత్‌ప్రవర్తన గల మానవులు, సత్‌ప్రవర్తన గల మానవులను దైవభీతి గల మానవులు, దైవభీతి గల మానవులను దైవ రూపులు గల మానవులుగా మార్చు మహిమ ప్రత్యక్షమయ్యెను.

అహ్మదియ్య జమాఅత్ సంస్థ వ్యవస్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం గారు ఈ మహిమను తమ పద్యములో ప్రస్తావించుచు ఇట్లనిరి.

کہتے ہیں یورپ کے ناداں یہ نبی کامل نہیں　　وحشیوں میں دیں کو پھیلانا یہ کیا مشکل تھا کار
پر بنانا آدمی، وحشی کو ہے اک معجزہ　　معنی رازِ نبوت ہے اسی سے آشکار

అనగా ఈ ప్రవక్త సంపూర్ణుడు కాడని యూరప్ అవివేకులందురు. మూర్ఖులలో ధర్మమును వ్యాపింపజేయుట కష్టమైన పనేమి కాదు. కాని మూర్ఖున్ని మానవునిగా తీర్చిదిద్దడమే ఒక మహిమ. ప్రవక్తృత్వ భావము దీనితోనే స్పష్టమగును.

ఇదే విధముగా తమ అరబ్బి పద్యములో ఇట్లు పేర్కొనిరి.

صَادَفْتَهُمْ قَوْمًا كَرَوْثٍ ذِلَّةً　　فَجَعَلْتَهُمْ كَسَبِيكَةِ الْعِقْيَانِ

అనగా ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు అరబ్ జాతిని నీచమైన పేడ వలె పొంది తమ పవిత్ర శక్తితో, తమ శిక్షణ ప్రభావముతో వారిని స్వర్ణ కంకణముగా మార్చి వేసిరి.

గౌ॥ శ్రోతలారా! ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం న్యాయము, నిజాయితిని వివరించుట ఒక రకంగా కష్టమే. ఎందుకనగా ప్రతి సందర్భమున వారు న్యాయమును దాటి ఉపకారమునుకు చేరుతారు. ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రుణము తీసుకొని తిరిగి ఇచ్చేటప్పుడు ఎప్పుడైనా ఎక్కువ ఇవ్వని సందర్భమే లేదని చెప్పుచుంటారు.

ఈ సంక్షిప్త పచియం తరువాత నేను న్యాయము, నిజాయితి అంశములో మొట్ట మొదటగా ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబ జీవితము గురించి కొంచమైనా చెప్పదలచినాను. ఎందుకనగా తమ గృహములో న్యాయము, నిజాయితిని పాటించని వ్యక్తి సమాజములో ఈ లక్షణములో ఎలా ఉత్తమ ఆదర్శముగా నిలువగలుగును.

మన నాయకులైన హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గొప్పతనము చూడండి! దివారాత్రులు దైవ శాసనము అవతరించుచున్నది. ఖాతమ్మున్నబియ్యీన్ స్థాయి లభించినది. قَابَ قَوْسَيْنِ أَوْ أَدْنَىٰ శుభవార్త లభించినది. వారి పవిత్ర హస్తమును అల్లాహ్ తఆలా తన హస్తముగా పేర్కొనెను. మీకు అల్లాహ్ ప్రేమ కావలసినచో ఈ ప్రవక్త సల్లం అనుసరణ, ప్రేమ అనివార్యమని సకల జనులకు సందేశము అందించబడుచున్నది. కాని రెండవ వైపు వారి స్థితి ఎట్లుండెననగా వారిట్లు తెలిపిరి. أَنَا النَّبِيُّ لَا كَذِبْ నేను నిస్సందేహముగా దేవుని ప్రవక్తను, అతని సన్నిహితున్ని. ఇందులో ఎలాంటి అనుమానము, అతిశయోక్తి లేదు. కాని దీనికి తోడు ఇంకను ఇట్లనిరి. أَنَا ابْنُ عَبْدِ الْمُطَّلِبْ నేను ఒక దాసున్ని, అబ్దుల్ ముత్తలిబ్ కుమారున్ని.

ఇలాగే మరో సందర్భమున ఇట్లనిరి. وَاللّٰهِ مَا أَدْرِي وَأَنَا رَسُولُ اللّٰهِ مَا يُفْعَلُ بِهِ నిశ్చయముగా నేను అల్లాహ్ ప్రవక్తను. అయినను నాతో ఏలా వ్యవహరించబడునో తెలియదని నేను దైవ ప్రమాణముగా తెలుపుచున్నాను.

రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపినట్లు నేను విన్నానని హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించిరి. ఎవరిని అతని కర్మ స్వర్గములో చేర్పించదు. ఓ రసూలుల్లాహ్! మీరు కూడ మీ కర్మల కారణముగా స్వర్గములో ప్రవేశించరా ! అని ప్రజలు అడగగా వారిట్లనిరి. وَلَا أَنَا إِلَّا أَنْ يَتَغَمَّدَنِيَ اللّٰهُ بِفَضْلِهِ وَرَحْمَتِهِ అవును అల్లాహ్ శుభము, అతని కరుణ నన్ను ఆవహించనిదే నేను కూడ నా కర్మల వలన స్వర్గములో ప్రవేశించను.

⌑ వారి సంసార జీవితమును పరిశీలించగా మొట్ట మొదటగా ఒక ధనవంతురాలు, అనుభవజ్ఞురాలు, అన్ని తెలిసిన 40 సం॥ల ఒక స్త్రీ హజ్రత్ ఖదీజా (రజి.) ప్రస్తావన ముందుకు వచ్చును.

(10వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz